


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

సంపుటి : 14 సంచిక : 147 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 27-05-2026 పేజీలు :12 వెల :03/-


## శ్రీలంక వైట్‌బాల్ కెప్టెన్‌గా మెండిస్



# స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు

## -సీఎం చంద్రబాబు

అమరావతి: టీడీపీ మహానాడు 2026ను ఈసారి పూర్తిగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. గతంలో కోవిడ్ సమయంలో కూడా డిజిటల్ పద్ధతిలో మహానాడు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్చువల్ విధానాన్నే ఎంచుకున్నామని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.



క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. మహానాడులో సరైన మార్గనిర్దేశం చేసుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం ఉండాలని.. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అన్ని విధాలా సాధికారత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూసే కార్యక్రమం మహానాడు అని, పార్టీకి అది ఒక భావోద్వేగమని సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు ద్వారా పార్టీ ప్రజలకు ఏ సందేశం ఇస్తుందో అన్న ఆసక్తి అందరిలో ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.. క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ముందే పారిపోండి

## -బంగ్లా చొరబాటుదారులకు సువేందు వార్నింగ్



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు.

# ఎడ్‌సెట్‌లో 99.3 శాతం అర్హత

## -ఎక్స్‌లో ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్



బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్ ఫలితాలను మంత్రి లోకేశ్ మంగళవారం ఎక్స్‌లో ప్రకటించారు. మొత్తం 24,628 మంది రిజస్టర్ చేసుకోగా 19,880 మంది పరీక్షకు హాజరయ్యారు.బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్ ఫలితాలను మంత్రి లోకేశ్ మంగళవారం ఎక్స్‌లో ప్రకటించారు. మొత్తం 24,628 మంది రిజస్టర్ చేసుకోగా 19,880 మంది పరీక్షకు హాజరయ్యారు. 19,741 మంది (99.3శాతం) అర్హత సాధించారు. గణితంలో 99.86శాతం, ఫిజికల్ సైన్స్‌లో 99.79శాతం, బయలాజికల్ సైన్స్‌లో 99.31శాతం, సోషల్ స్టడీస్‌లో 98.68శాతం, ఇంగ్లీష్ లో 98.32శాతం మంది అర్హత సాధించారు.

# ఫామ్ టూ హోం



రైతులు పండించిన కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా 'ఫార్మ్ టూ హోం' విధానం అమలుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.(వినియోగదారుల ఇంటికే కూరగాయలు, పండ్లు రైతులు పండించిన కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా 'ఫార్మ్ టూ హోం' విధానం అమలుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌తో పాటు తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేర్చేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని తెలిపారు.

# జనం -ఉక్కిరిబిక్కిరి



రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 13 జిల్లాల్లో 46డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని 13 జిల్లాల్లో 46 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు.రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 13 జిల్లాల్లో 46డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న మూడు రోజులూ.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంచుమించు ఇదే స్థాయిలో కొనసాగుతాయని పేర్కొంది. కాగా, రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో బుధ, గురు వారాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# ఏఐతో వ్యాధుల భారానికి బై బై

## – తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు



వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం ద్వారా తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు అందించే వీలుంటుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వ్యాధులు, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో మయూరి టెక్ పార్క్‌లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మంగళవారం నిర్వహించిన ఏఐ సేవల సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా 'మెడ్‌టెక్ చాలెంజ్' విధానంలో వైద్యసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మార్గదర్శక రాష్ట్రం (లైట్ హౌస్ స్టేట్)గా నిలిచిందని వెల్లడించారు.

# విదేశీ నిపుణుల ఆఖరి సమీక్ష



పోలవరం ప్రాజెక్టు తొలిదశను వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేసి ప్రధాని మోదీతో ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం నేడు పోలవరానికి కెనడా బృందం. పోలవరం ప్రాజెక్టు తొలిదశను వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేసి ప్రధాని మోదీతో ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సమాయత్తమవుత్ను ప్రధాన డ్యాం పనులపై సమీక్షించేందుకు విదేశీ నిపుణులు మరోసారి వస్తున్నారు. కెనడాకు చెందిన సీన్ హించ్‌బెర్గర్, రిచర్డ్ డొనెల్లీ మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. బుధవారం ఉదయం పది గంటలకు రాజమహేంద్రవరంలో దిగి.. పోలవరం ప్రాజెక్టు వద్దకు వెళ్తారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), వాప్కోస్, సీఎస్ఎంఆర్ఎస్, నిర్మాణ సంస్థ, రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రధాన ప్రాజెక్టు ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణ పనులను తనిఖీ చేస్తారు.

# వేడెక్కుతున్న కోస్తాంధ్ర



దేశంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఎండ తీవ్రత మొదలైంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల కొత్త రికార్డులు నమోదయ్యాయి. మేలో రెండు వారాలపాటు మోస్తరుగా ఉన్న ఎండలు ఆ తర్వాత తీవ్రరూపం దాల్చాయి. తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. ఒకప్పుడు ఉత్తర, మధ్య భారతంలో నెలకొనే తీవ్ర వడగాడ్పులు, వేడి రాత్రులను ఇప్పుడు కోస్తాంధ్రలోనూ ప్రజలు చవిచూస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో వడగాడ్పుల తీవ్రత, ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇటువంటి ప్రాంతాల్లో కోస్తాంధ్ర ఒకటిగా గుర్తించారు.దేశంలో 1981 నుంచి 2020 వరకు ఉష్ణోగ్రతలు సగటు కంటే ఒక డిగ్రీ పెరిగినట్టు తేల్చారు.

# జిల్లాలో ఉపాధి పనులు జరగనిచోట ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

**ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలి.**

**ఉపాధి కూలీలకు పని భద్రత కల్పించాలి .**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లాలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడంతో ఉపాధి కూలీలకు పనులు లేక ఉన్నారని వారికి వెంటనే ఉపాధి పనులు కల్పించాలని ఉపాధి కూలీలకు ఫోటో యాప్ రెండు సార్లు రద్దు చేయాలని. ఉపాధి కూలీలకు పని భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా పిడి సూర్యనారాయణ కి డిమాండ్స్ కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. ప్రతాప్ ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని 30 మండలాలలో కేవలం కొన్ని మండలాలు మాత్రమే ఉపాధి పనులు ప్రారంభం జరుగుతున్నాయని కానీ మిగతా మండలాలలో ఉపాధి కూలీలకు పనులు చూపించడం లేదని కొన్ని మండలాలలో రాజకీయ పరంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించ లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే జిల్లా అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి పనులు చేపట్టాలని ఉపాధి పనులు జరిగే చోట ఉపాధికూలీలకు మజ్జిగ పంపిణీ హామీ పథకం ఓఆర్ఎస్ ప్యాకెట్లు,



మెడికల్ కిట్లు, పనిచేసే ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలని ఉపాధి కూలీలకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 5,30 నుండి 10. గంటల వరకు పనులు జరుగుతున్న చోట టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలోని ఉపాధి పనులు జరిగే చోట ఉపాధి కూలీలకు వడదెబ్బ వల్ల మరణించిన, ఏదైనా ప్రమాదానికి గురైన 5 లక్షల పరిహారం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే విడుదల చేయాలని. ఫోటో యాప్ విధానాన్ని రద్దు చేయాలని. ఉపాధి కూలీలకు పని భద్రత కనిపించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత నకిలీ ఏ పి కే ఫైల్స్

**నిషేధిత లోన్ యాప్స్ మరియు సరికొత్త సైబర్ మోసాలపై నంద్యాల జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిక**

**"అప్రమత్తతే సైబర్ నేరాలకు ఏకైక నివారణ.... మీ సైబర్ భద్రత మా బాధ్యత...."**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఇటీవలి కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలందరూ సైబర్ భద్రత పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నకిలీ ఏ పి కే ఫైల్స్, అనధికార లోన్ యాప్స్, అధిక లాభాల ఆశ చూపించడం (వాట్సాప్ ,ఇంస్టాగ్రామ్) మరియు ఇతర డిజిటల్ మోసాల పట్ల కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది. 1. నకిలీ ఏపీకె ఫైల్స్ తీవ్ర ముప్పు.(2. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా ఆర్ టి ఓ ఈ-చలనా, ఎస్ బి ఐ -రివార్డ్స్, యు నో- అప్డేట్ ,వెడ్డింగ్ ఇన్విటేషన్ లింకులు పంపిస్తారు జాగ్రత్త. ఈ లింకుల ద్వారా డౌన్‌లోడ్ అయ్యే . ఏ పి కే ఫైల్స్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయితే, మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ఓ పి పి) లు మరియు వ్యక్తిగత డేటా మొత్తం సైబర్ ముఠాల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ యాప్ స్టోర్ మినహా, ఇతర మూలాల (ఖఅన౧అశీఖఅ ాశీబతీఖవం) నుండి ఎటువంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. 2.నిషేధిత లోన్ యాప్స్ (ఫేక్ లోన్ ఆప్స్) ఊబిలో పడకండి. తక్కువ వడ్డీకే, ఎటువంటి పత్రాలు లేకుండా తక్షణమే లోన్ ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మవద్దు. ఆర్‌బీఐ గుర్తింపు లేని నిషేధిత లోన్ యాప్స్ లు మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ సమాచారాన్ని దొంగిలిస్తాయి. ఆ తర్వాత మీ నకిలీ ఫోటోలను సృష్టించి, మీ బంధువులకు పంపుతామని బెదిరిస్తూ భారీగా డబ్బులు వసూలు (బ్లాక్‌మెయిల్) చేస్తారు అప్రమత్తంగా ఉండండి. అత్యవసరమైతే కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను మాత్రమే సంప్రదించండి. 3.ప్రస్తుతం జరుగుతున్న ఇతర సైబర్ నేరాలులి ×డిజిటల్ అరెస్ట్ (డిజిటల్ అరెస్ట్) సిబిఐ , ఈడీ , పోలీస్ లేదా కొరియర్ సంస్థల అధికారులమంటూ వీడియో కాల్స్ చేసి, మీ పైన కేసులు ఉన్నాయని మానసికంగా భయపెట్టి, లక్షలు వసూలు చేస్తారు. చట్టంలో ఎక్కడా 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం లేదు.



ఎవరైనా డిజిటల్ అరెస్ట్ మోసానికి గురి అయితే ముందుగా పోలీస్ సహాయం కొరకు 112,100 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు ఇన్వెస్ట్‌మెంట్ టాస్క్ మోసాలు: పార్ట్-టైమ్ జాబ్స్, యూట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే డబ్బులు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల పేరుతో టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. జిల్లా పోలీస్ శాఖ వారి ముఖ్య సూచనలు: 1 హుష్బ్యాంక్ అధికారులు, పోలీసులు ఎప్పుడూ ఫోన్ లలో మీ ఓటిపి, ఏ టి ఎం పిన్, లేదా పాస్‌వర్డ్‌లను అడగరని గ్రహించండి. 2తెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ (ముఖ్యంగా వాట్సాప్ లో) ఎత్తకండి. 3ఏదైనా లింక్ క్లిక్ చేసే ముందు అది నిజమైనదా కాదా అని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. ఏవైనా సైబర్ మోసానికి గురైతే లేదా మీ చుట్టుపక్కల వారు సైబర్ మోసానికి గురైతే, మొదటి 24 గంటల (గోల్డెన్ అవర్స్) లోపు ఫిర్యాదు చేయండి. జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కాల్ చేయండి లేదా వెబ్‌సైట్‌ను సందర్శించండి.లేదా మీ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించాలని కోరారు.

# తీవ్ర ఎండల దృష్ట్యా రెండు పూటలా ఫోటో విధానం రద్దు చేయాలి



**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

రాష్ట్రంలో 40 డిగ్రీల ఎండలో ఉపాధి కూలీల ను రెండు ఫోటోల పేరుతో ఎండలో ఉంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు ఫోటోలు విధానాన్ని రద్దుచేసి ఉదయం మాత్రమే హాజరు వేసుకొని ఇళ్లకు పంపించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు కర్నూలు జిల్లా ఆదోని మండలం లో సంతేకుడ్లురు గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే రెండు పూటలా పనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ



కూలీలకు నష్టం కలిగించే విబి గ్రామ్ జి పథకాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప మండల నాయకులు పరమేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల హైస్కూల్ చుట్టూ ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను తొలగించాలి



ఈ అక్రమ దుకాణాల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీ, విద్యార్థులు?. జూన్ 10వ తేదీ లోపల హైస్కూల్ చుట్టూ అక్రమంగా వెలసిన దుకాణాలను తొలగించకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తాం :- రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ డిమాండ్.! గడివేముల మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హై స్కూల్) చుట్టూ ఎలాంటి ప్రభుత్వ, గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండా కొంత మంది అక్రమంగా బంకులు, షెడ్లు , దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారనీ దీనివలన విద్యార్థినీ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారనీ, తక్షణమే వాటిని తొలగించాలని రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ చైర్మన్ కామ్రేడ్ రామినేని రాజునాయుడు , జేఏసీ నేతలు రాయలసీమ రవీంద్రనాథ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవాడు నాడు జేఏసీ నేతలు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ....గడివేములలోని హైస్కూల్ చుట్టూ విచ్చల విడిగా ఎటువంటి అనుమతులు లేకున్నా రేకుల షెడ్లు , బంకులు , దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారనీ, దీని వలన పాఠశాలకు వచ్చే విద్యార్థినీ-విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, తక్షణమే మండల అధికారులు స్పందించి వీటిని తొలగించాలని , లేని పక్షంలో విద్యాసంవత్సరం ప్రారంభంలో జూన్ 10వ తేదీన భారీ ఎత్తున విద్యార్థులతో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు.

## నందవరం సాంబశివుడిని అరాస్మెంట్ చేస్తున్న పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆపరేషన్ మేనేజర్ (బి ఓ ఎం) వై కృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి నంద్యాల**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నందవరం శాంబశివుడిని అరాస్మెంట్ చేస్తున్న పిరమిడ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆపరేషన్ మేనేజర్ వై కృష్ణ పై చర్యలు తీసుకోవాలని, ఆత్మహత్యయత్నానికి పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాంబశివునికి నంద్యాల పట్టణ సిపిఐ కార్యదర్శి కే ప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కే ప్రసాద్ మాట్లాడుతూ సాంబశివుడు రెండున్నర సంవత్సరములుగా పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఆఫీస్ బాయి గా పనిచేస్తూ ఉండేవారు. తిరుమల్ ఫైనాన్స్ మేనేజర్ వై కృష్ణ సాంబశివుడు చేసే పనిలో ఏదో ఒక వంక పెట్టి టార్చర్ పెట్టేవాడిని తెలిపారు . సాంబశివుడు రెండు రోజులు ఆరోగ్యం బాగాలేక ఆఫీసుకు వెళ్లలేక పోయినందుకు, నోటీసు ఏమి ఇవ్వకుండా విధుల నుండి తొలగించి వేరే వారిని నియమించుకోవడం వలన సాంబశివుడు మనస్థాపానికి లోనై, నాకు నలుగురు పిల్లలు ఎలా బతికించుకోవాలని ఆవేదనతో నిన్న సాయంకాలం సూసైడ్ చేసుకుందామని ప్రయత్నం చేసినాడు. సాంబశివుడు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. సాంబశివునికి ఏదైనా జరగరానిది జరిగితే అందుకు వై కృష్ణ పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. వై కృష్ణ వల్ల మరొక వ్యక్తి బాధపడకూడదని సాంబశివునికి న్యాయం జరగాలని వై కృష్ణ ని కఠినంగా శిక్షించాలని అన్నారు

## జయ గురుదత్త శ్రీ గురుదత్త

**కర్నూలులో ఘనంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ జయంతి వేడుకలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి జన్మదినోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామీజీ వారి పాదుకాపూజను విశేషంగా నిర్వహించారు. దత్త భక్తుల సమక్షంలో దత్తస్తవ పారాయణం భక్తి భావంతో సాగగా, అనంతరం స్వామీజీ పాదుకలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, మాతృమండలి సభ్యులు, దత్త భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# సిద్దేశ్వరం అలుగు ప్రజల గుండె చప్పుడు

**మే 31న నంద్యాలలో "సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన" 10వ వార్షికోత్సవ మహాసభ. - మహాసభకు హాజరుకానున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గోపాలగౌడ తదితరులు.**

**మహాసభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన రాయలసీమ సాగునీటి సాధన సమితి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 31న నంద్యాల శివారులోని చాబోలు మెట్ట సమీపంలోని ఎ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో "సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన" 10వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించనున్నట్లు సమితి నాయకులు ప్రకటించారు. సోమవారం నంద్యాలలోని సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 2016 మే 31న జరిగిన సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన ఉద్యమానికి సంబంధించిన వీడియోను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ కృష్ణా, తుంగభద్ర నదులు రాయలసీమ గుండా ప్రవహిస్తూ వందలాది టీఎంసీల నీరు శ్రీశైలం దాటి దిగువకు వెళ్తున్నప్పటికీ రాయలసీమ మాత్రం ఇప్పటికీ కరువుతో సహజీవనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు స్పందించకపోవడంతో వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి 2016 మే 31న ప్రజలే స్వయంగా శంకుస్థాపన నిర్వహించారని గుర్తుచేశారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ సాగునీటి సమస్యలపై ప్రభుత్వంపై ప్రజాస్వామ్య ఒత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ నెల 31న నిర్వహించనున్న మహాసభకు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గోపాలగౌడ, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు వెంకటేష్ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరై తమ సందేశాలను వినిపించనున్నట్లు తెలిపారు. రాయలసీమ సాగునీటి సమస్యలు, ప్రాంత అభివృద్ధి, ప్రజల



హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేసే ఈ మహాసభలో ప్రజలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం రాయలసీమ పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని, వారి దృష్టి అంతా అమరావతి, పోలవరం వంటి అంశాలపైనే కేంద్రీకృతమైందని విమర్శించారు. రాయలసీమ కరువు, వలసలు, సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీలు కూడా రాయలసీమ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలే చైతన్యవంతమై ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను నిలదీసి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితికి ప్రజలు అండగా నిలవాలని కోరుతూ, ఈ నెల 31న నిర్వహించే మహాసభకు ప్రజలు, రైతులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, బెక్కం రామసుబ్బారెడ్డి, న్యాయవాది అసదుల్లా, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, చిన్న రామకృష్ణారెడ్డి, జానో జాగో మహబూబ్ భాష, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ పర్వేజ్, పట్నం రాముడు, కృష్ణమోహన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచి ప్రజల్లో సానుకూల అభిప్రాయం తీసుకురావాలి

**ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయాలి.. పర్సెప్షన్ సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల సంతృప్తి అత్యంత కీలకమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల వద్ద విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పెన్షన్ పంపిణీ విధానం, ప్రజల అభిప్రాయ సేకరణ, పారదర్శక సేవల అమలుపై మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డీఎల్‌డీఓలు, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య నారాయణ, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లాలితాభాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సానుకూల అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన విధానాలపై ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాలోని 4 వేలకుపైగా పెన్షన్ పంపిణీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వాటి ఫోటోలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని యంపిడిఓ లను ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నదని, ఇప్పటికే 49 శాఖల పనితీరుపై పర్సెప్షన్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 16 వేల మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెల రూ.98 కోట్ల మేర పెన్షన్లు అందజేస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.3500 కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తికి తావులేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పెన్షన్ పంపిణీపై నిర్వహించే సర్వేల్లో "ఇంటి వద్దకే పెన్షన్ అందించారా?", "అధికారుల ప్రవర్తన ఎలా ఉంది?", "లంచం లేదా ఇతర డబ్బులు అడిగారా?" అనే మూడు కీలక ప్రశ్నలను అడుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పెన్షన్లను తప్పనిసరిగా



లబ్ధిదారుల ఇంటి వద్దనే, నిర్దేశిత 300 మీటర్ల పరిధిలో అందించాలని, ప్రతి పంపిణీకి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. పలువురిని ఒకేచోటకు పిలిచి పంపిణీ చేయడం వల్ల ప్రజల నుంచి ప్రతికూల స్పందన వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి స్థాయిలో, ప్రతి గురువారం చీఫ్ సెక్రటరీ స్థాయిలో పర్సెప్షన్ సమీక్షలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఫీడ్‌బ్యాక్‌ను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తోందని, థర్డ్ పార్టీ బృందాలు కూడా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎటువంటి లంచాలు ఆశించకుండా పారదర్శకంగా సేవలు అందించాలని, అన్ని ప్రశ్నల్లో 100 శాతం సానుకూల ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పెన్షన్‌లతో పాటు చెత్త సేకరణ, తాగునీటి నాణ్యత, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై కూడా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నట్లు తెలిపారు. వారానికి కనీసం రెండు సార్లు చెత్త సేకరణ జరుగుతోందా?, తాగునీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందా?, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉందా? వంటి ప్రశ్నలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. "ప్రభుత్వ ఉద్యోగులమై ప్రజల కోసం పని చేస్తున్నప్పుడు ప్రజల సంతృప్తి స్థాయి తగ్గిపోతే, వ్యవస్థలో ఎక్కడో లోపం ఉన్నట్టేనని... ఆ లోపాలను సరిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ పేర్కొన్నారు. పర్సెప్షన్ విధానాన్ని ఒత్తిడిగా కాకుండా ప్రజా సేవలను మెరుగుపరచుకునే అవకాశంగా భావించాలని అధికారులను సూచించారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 26 :**

నంద్యాల జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ మంగళవారం బండి ఆత్మకూరు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ కళాశాలలోని గదులను అన్నింటిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ శంకర్ నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న మక్బుల్ కు జీతం పెంచమని ప్రిన్సిపాల్ ను ఆదేశించడం జరిగిందని డిఐఓ శంకర్ నాయక్ తెలిపారు.

# స్వచ్ఛతలో భాగస్వాములవుదాం

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు**

**బక్రీద్ పండుగకు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జమ్మిచెట్టు వద్ద ఉన్న ఈద్గా వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం సోదరులతో కలిసి కమిషనర్ స్వచ్ఛత పనులు చేపట్టారు. అనంతరం స్వచ్ఛత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంతకుముందు 2వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ చేశారు. కుమ్మరిగేరి, చిత్తారి వీధి, జోహరాపురం ప్రాంతాల్లో స్వచ్ఛత, పూడికతీత పనులను పరిశీలించారు. జమ్మిచెట్టు వద్ద హంద్రీ నది ఒడ్డున ఉన్న ధోబీఘాట్‌ను పరిశీలించారు. అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా 4వ ఉద్యోగుల కాలనీలో స్థానికులతో కలిసి రహదారి సమస్యను పరిశీలించారు. అలాగే నరసింహారెడ్డి నగర్‌లో కే.సీ. కెనాల్ ఒడ్డున ఉన్న కాలనీలో పర్యటించారు. రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్ల మరమ్మత్తుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రహదారుల నిర్మాణం నుంచి మురుగు కాలువల శుభ్రత వరకు నగరపాలక ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో నిత్యం స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. వచ్చే నెల రోజులపాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించి నగర స్వచ్ఛతకు వారి సహకారం తీసుకుంటామన్నారు. బక్రిద్ పండుగకు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు. ఈ నెల 28న బక్రిద్ పండుగ పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య పనులు ఇప్పటికే ప్రారంభించామని, తాగునీరు తదితర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్. రాజు, హుస్సేన్, నాగేశ్వరరావు, అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి ఒకరు మృతి -మరొకరికి గాయాలు





**పాణ్యం మే 26 పల్లె వెలుగు :**

మండల పరిధిలోని కొత్త చెరువు సమీపంలో ఎస్ టర్నింగ్ వద్దా గుంటూరు జిల్లా,దాసరి పాలెంకు చెందిన మోపురి ప్రభాస్ (20) మోటార్ సైకిల్ అదుపుతప్పి మృతి చెందాడు.మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.మంగళవారం మోటార్ సైకిల్ పై పాణ్యం ఇందిరా నగర్ కాలనీలో ఉన్న సుంకులమ్మ గుడిని దర్శించుకుని తిరిగి కర్నూలుకు వెళ్తుండగా కొత్త చెరువు సమీపంలోని మలుపు వద్ద బైకు అదుపు తప్పడంతో కొండను ఢీ కొని కింద పడ్డారు.ఈ ప్రమాదంలో మోపురి ప్రభాస్ తలకు గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రణీత్ కుమార్ కి తీవ్రగాయాలు అయ్యాయి.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న వివరాలు సేకరించారు.

## డిజిటల్ 'మహానాడు'ను విజయవంతం చేయండి -కమ్మరి పార్వతమ్మ పిలుపు

రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో ప్రత్యక్ష ప్రసారాలు

మహానాడులో స్త్రీ శక్తికి పెద్దపీట

చంద్రబాబు, లోకేష్, పల్లా శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే 'డిజిటల్ మహానాడు'ను పార్టీ శ్రేణులూ, మహిళా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు పట్టణంలోని తన కార్యాలయంలో 48, 49వ వార్డుల ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, పశ్చిమ ఆసియా దేశాల యుద్ధ ప్రభావం వల్ల ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా, పొదుపు చర్యల్లో భాగంగా టీడీపీ ప్రభుత్వం ఈసారి 'డిజిటల్ మహానాడు'కు శ్రీకారం చుట్టిందని వివరించారు. ఈ మహానాడులో స్త్రీ శక్తికి పెద్దపీట వేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కన్నులపండువగా క్లస్టర్ మహానాడు..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని పార్వతమ్మ తెలిపారు. ప్రతి క్లస్టర్‌లోనూ ఎల్ఈడీ (రాజుణ) స్క్రీన్లను ఏర్పాటు చేసి, మహానాడు వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహానాడు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సారథ్యంలో అత్యంత వైభవంగా సాగుతుందన్నారు. ఈ లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు. మొదటి రోజు కార్యక్రమాలు ఇవే.. రెండు రోజుల పండుగలో భాగంగా మొదటి రోజు మహానాయకుడు, అన్న నందమూరి తారకరామారావు గారి విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించడం, పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించడం వంటి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అధినాయకత్వానికి కృతజ్ఞతలు..శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ అబ్జర్వర్‌గా తనను నియమించినందుకు గాను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌లకు కమ్మరి పార్వతమ్మ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ డిజిటల్ మహానాడును విజయవంతం చేసి, పార్టీ బలాన్ని చాటాలని తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ ఆమె విజ్ఞప్తి చేశారు.

## మహానాడుకు సన్నాహాలు





ఆదోని ( పల్లె వెలుగు )

ఈరోజు ఆదోని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్‌ను 10 క్లస్టర్లకు పంపిణీ చేశారు. ఆదోని టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అన్నగారి ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారు, యువ నాయకులు సిద్ధార్థ నాయుడు చేతుల మీదుగా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మరియు నాయకులకు మహానాడు కార్యక్రమానికి అవసరమైన మెటీరియల్‌ను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహానాడును విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బలోపేతానికి మహానాడు వేదికగా నిలుస్తుందని తెలిపారు. రేపటి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రేషన్ అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి






దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలి

సిలిండర్లకు అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలోని కార్డుదారులందరికీ చౌక ధరల దుకాణాల ద్వారా నాణ్యమైన రేషన్ సరుకులను సమయానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈ-పోస్ యంత్రాల పనితీరు, ఎఫ్.పి. షాపుల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, దీపం పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, పంపిణీపై ప్రజల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 10 లేదా 12వ తేదీ లోపు రేషన్ పంపిణీ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెలా 25 వ తేదీ నుంచి వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఏదైనా షాపుపై చర్యలు తీసుకోవాల్సి వస్తే, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పక్క షాపు డీలర్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేయరాదు 'దీపం' పథకంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీపై ఆదోని డివిజన్ పరిధిలో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచితంగా ఇవ్వాల్సిన సిలిండర్లపై అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న 14 మంది డెలివరీ సిబ్బందిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గ్యాస్ ఏజెన్సీలు తమ డెలివరీ బాయ్స్ ప్రజలతో మర్యాదగా ప్రవర్తించేలా చూడాలని, అదనపు వసూళ్లకు పాల్పడితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వారానికి 15-20 అక్రమ రవాణా కేసుల విచారణ: జేసీ నూరుల్ ఖమర్ జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. రేషన్ సరుకులు అక్రమంగా మళ్లింపునకు గురికాకుండా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠినంగా ఉందని, గత ఆరు నెలలుగా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక విచారణ చేపట్టి వారనికి 15 నుండి 20 కేసులను పరిష్కరిస్తున్నామన్నారు. ఆదోని, పత్తికొండ ప్రాంతాల నుంచి రేషన్ అక్రమ రవాణా జరుగుతోందన్న మీడియా కథనాలపై స్పందించి ప్రత్యేక బృందాలతో నిఘా పెట్టామని, అవసరమైన చోట 6-ఎ కేసులు నమోదు చేస్తున్నామని జేసీ స్పష్టం చేశారు. పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రేషన్ బియ్యం నిజమైన లబ్ధిదారులకు చేరేలా చెక్‌పోస్టులు, రైస్ మిల్లులు, గోదాములు మరియు రవాణా మార్గాలపై పోలీస్, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, విజిలెన్స్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగరపాలక హెల్ప్‌లైన్‌తో వేగవంతమైన సేవలు

కొత్త హెల్ప్‌లైన్ నెంబర్ ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

నగరపాలక సంస్థ సేవలు ప్రజలకు సులువుగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఉచితంగా కాల్ చేసి పలు రకాల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌ను మంగళవారం నగరపాలక కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలు పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను సులభంగా తెలియజేసేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1800 425 9766 నెంబర్‌కు కాల్ చేయవచ్చని, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపాలనుకునే వారు 7422992299 నెంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ గది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం కూర్చొనే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, ఎండ నుండి రక్షణ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా



వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. సమస్య అందిన వెంటనే సంబంధిత అధికారులకు, విభాగాధిపతులకు సమాచారం అందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జూనైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్లు రామకృష్ణ, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నమోదు చేసుకోకపోతే నష్టపోయేది మీరే

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 26:

జనగణన విషయంలో వివరాలను నమోదు చేసుకోకపోతే భవిష్యత్తులో అన్ని రకాలుగా నష్టపోతారని బండి ఆత్మకూరు చార్జీ సెన్సెస్ ఆఫీసర్, తాసిల్దార్ పద్మావతమ్మ హెచ్చరించారు. భారతదేశ జనాభా గణన ప్రక్రియ మే 30 వరకు కొనసాగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. గణన విషయంలో ఎవరైనా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జనగణన దేశ అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు భవిషత్ ప్రణాళికల రూపం కల్పనకు ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ వివరాలను సరైన విధంగా అందించి జనగణన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణన 2011లో నిర్వహించిన సెన్సెస్ కంటే చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. 2011 తర్వాత 2021లో జరగాల్సిన సెన్సెస్ కరోనా కారణంగా ఆగిపోయింది. ఈ కారణంగా సెన్సెస్ నిర్వహించేందుకు నాలుగేళ్ల వ్యవధి పట్టింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణనకు వెళ్లిన ఎన్యూమరేటర్స్ కు చాలా ఇళ్లు తాళాలతో దర్శనమిస్తున్నాయి. జనగణనలో నమోదు కాకపోతే సంక్షేమ పథకాలు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉంది.



ఒకవేళ జనగణన సిబ్బంది మీ ఇంటికి రాకపోతే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 185 ని సంప్రదించి మీ వివరాలను నమోదు చేసుకోవాలని చార్జీ సెన్సెస్ ఆఫీసర్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.

# మే నెల 27 28వ తేదీన నిర్వహించే మహానాడు కార్యక్రమం జయప్రదం చేయండి

**38వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

మే నెల 27,28వ తేదీన నిర్వహించే మహానాడు కార్యక్రమం విజయవంతం చేయాలని 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుక్ రాముడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో పొదుపు చర్యలో భాగంగా ఆన్లైన్ లో మహానాడు వేడుక నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్ ,వారి కుమారులు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్ , ఎన్ ఎం డి.ఫయాజ్ ఆధ్వర్యంలో అన్ని క్లస్టర్ పరిధిలో డిజిటల్ మహానాడు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా క్లస్టర్ 9 ఇంచార్జి గోవింద నాయుడు ఆధ్వర్యంలో నంద్యాల నందమూరి నగర్ లోని గోపిశెట్టి కల్యాణ మండపం నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, కో యూనిట్, బూత్ కన్వీనర్, కో కన్వీనర్లు, గ్రామ / వార్డు కమిటీ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పక ప్రతి ఒక్కరు కూడ హాజరు కావాల్సిందిగా ఆదేశించడమైనది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు 37 మంది లబ్ధిదారులకు 16 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 37 మందికి వచ్చిన 16 లక్షల 4 వేల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# డోన్‌లో ఘనంగా 'మహానాడు-2026' సమీక్షా సమావేశం








**చారిత్రాత్మక విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పిలుపు -కదంతొక్కిన తెలుగు తమ్ముళ్లు.. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఉత్సాహం**

**పల్లె వెలుగు-డోన్**

డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వేదికగా నిర్వహించిన 'మహానాడు–2026 మహా పండుగ' సమీక్షా సమావేశం అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిసింది. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాబోయే మహానాడు కార్యక్రమాన్ని అపూర్వ విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మూడు అంశాలపై దిశానిర్దేశం చేశారు: కలిసికట్టుగా కార్యాచరణ: గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల భాగస్వామ్యం సోషల్ మీడియా: మహానాడులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రవాణా, వసతుల కల్పన: మహానాడుకు తరలివచ్చే కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, భోజన ఇతర వసతుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. "మహానాడు అనేది కేవలం ఒక పార్టీ కార్యక్రమం మాత్రమే కాదు, అది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక. ప్రతి కార్యకర్త దీనిని ఒక బాధ్యతగా భుజాన వేసుకోవాలి. గ్రామగ్రామానికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. నాయకులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి, ఈ మహానాడును ఒక చారిత్రాత్మక విజయంగా నిలపాలి" అని పిలుపునిచ్చారు. కదంతొక్కిన కార్యకర్తలు.. కొత్త ఉత్సాహం! ఎమ్మెల్యే కోట్ల పిలుపునకు పార్టీ శ్రేణుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. మహానాడు విజయవంతం కోసం తామంతా అహర్నిశలు శ్రమిస్తామని, సంపూర్ణ సహకారం అందిస్తామని నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశం డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, బత్తుల రమేష్ రెడ్డి, ఫణి రాజ్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, శ్రీనివాసులు, హరికిషన్, శేష్ పని గౌడ్, కేశవయ్య గౌడ్, సుదర్శన్, కొంగనపల్లి మధు , ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పనితీరు మెరుగు పరుచుకోండి -కమిషనర్ చల్లా ఓబులేసు





**క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రాధాన్యత క్రమంలోనే అంచనాలు రూపొందించాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

నగరపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులు తమ పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు, నిర్వహణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అధికారులు ప్రతిరోజూ ఉదయం కనీసం రెండు గంటల పాటు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా సమయంలో అమినిటీస్ కార్యదర్శులు తప్పనిసరిగా ఫీల్డ్‌లో తిరిగి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారికి వైర్‌లెస్ సెట్లు తప్పనిసరిగా ఉండాలని, ఏసీసీఎంఎంఎస్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాత మాత్రమే బిల్లులు మంజూరు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనులు పూర్తిస్థాయిలో ముగియకముందు బిల్లులు చేయరాదని, ఫినిషింగ్ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఇష్టానుసారంగా అంచనాలు రూపొందించకుండా, నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలోనే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్తు దీపాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక అవసరాలకు సంబంధించి ఏడాది కాలానికి ముందస్తు పక్కా ప్రణాళికతో నిర్వహణ పనులు చేపట్టాలని సూచించారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం చేపట్టనున్న పూడికతీత పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న రహదారుల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలన్నారు. పైప్‌లైన్, కొళాయి పనుల కోసం తవ్విన రహదారులను సంబంధిత యజమానులతోనే వెంటనే పూడ్చించాలని సూచించారు. భవిష్యత్తులో ఎక్కడైనా గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చివేయాలని, డబ్ల్యూబీఎం రహదారుల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా ట్రీ గార్డులు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ ఫౌంటెన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా, నిర్వహణ పనుల్లో కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, హార్టికల్చర్ ఏడి, ప్రతాప్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# నంద్యాల ట్రాఫిక్ పోలీసులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కొరకు వేసవి కిట్లు పంపిణీ





**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది.తీవ్రమైన ఎండ వేడిమిలోనూ రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణకై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నేడు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులకు ఎండ వేడి నుండి కాపాడుకునేందుకు అవసరమైన రక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. ట్రాఫిక్ సిబ్బందికి కింది రక్షణ వస్తువులు అందించడం జరిగింది. యూవీ ప్రొటెక్షన్ గాగుల్స్ సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కళ్ళను కాపాడేందుకు. క్యాప్స్ తల మీద నేరుగా పడే ఎండ వేడిమిని నివారించేందుకు... వాటర్ బాటిల్స్ నిరంతరం నీళ్ళు తాగుతూ డీహైడ్రేషన్‌ను అడ్డుకునేందుకు... ఫేస్ మాస్కులు వాహనాల నుండి వెలువడే ధూళి, కాలుష్యం నుండి శ్వాసవ్యవస్థను రక్షించుకునేందుకు. ఈ సంధర్భంగా ఎస్పీ ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమం గురించి ముందుగా తెలుసుకోవడంతో పాటు, నంద్యాల పట్టణ కేంద్రంలో వివిధ ప్రధాన కూడలలో వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీయడం జరిగింది. "తీవ్రమైన ఎండల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య విషయంలో ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని అది సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది అనంతరం వారికి వేసవి రక్షణ కిట్లను అందజేస్తూ విధుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి ఐపీఎస్ పాల్గొని సిబ్బందికి వస్తువులను అందజేస్తూ వారి సేవలను అభినందించారు.

# గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026

**నంద్యాల రూరల్. మే 26. (పల్లె వెలుగు ):**

ఎడ్యుస్కిల్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026, మలేషియాలో జరిగింది. ఈ సమ్మిట్‌లో వివిధ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాల నుండి విద్యా రంగ నాయకులు, విద్యావేత్తలు, ఆవిష్కర్తలు మరియు అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రపంచ విద్యా సహకారం, వినూత్న బోధనా పద్ధతులు,బహుళ సాంస్కృతిక విద్య, మరియు సాంకేతికత ఆధారిత ప్రపంచంలో ఉన్నత విద్య యొక్క భవిష్యత్తు వంటి అంశాలపై ఈ సమ్మిట్ దృష్టి సారించింది.విద్యా రంగంలో ఆయన చేసిన అద్భుతమైన కృషి మరియు అత్యుత్తమ పనితీరుకు గాను, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకట సుబ్రమణ్యం ప్రతిష్టాత్మకమైన "గ్లోబల్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషనల్ లీడర్షిప్" అవార్డును అందుకోవడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం అన్నారు.ఈ అవార్డు, విద్యా నైపుణ్యం, ఆవిష్కరణలు మరియు నాణ్యమైన విద్య పట్ల ఆ సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.ఈ సమ్మిట్‌లో ప్రముఖ అంతర్జాతీయ ప్రతినిధులు మరియు విద్యా నిపుణులచే అనేక కీలకోపన్యాసాలు జరిగాయి.ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని గ్లోబల్ ఇన్నోవేషన్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ రిషి జైన్, భారతదేశం-థాయ్‌లాండ్ విద్యా భాగస్వామ్యం యొక్క భవిష్యత్తు మరియు ప్రపంచ ఇంటర్న్‌షిప్ అవకాశాలపై కీలకోపన్యాసం చేశారు. ధురకిజ్ పండిట్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అతిత్ కోయిరాలా, పాఠశాల మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్రాస్-కల్చరల్ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. బ్యాంకాక్ విశ్వవిద్యాలయం యాక్టింగ్ డీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దువాంగ్థిడా నంతపిరత్, ఆచరణాత్మక ప్రపంచ విద్య మరియు భారతదేశం, థాయిలాండ్ మధ్య విద్యా సహకారం గురించి చర్చించారు. సియామ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ యింగ్ సావెంగ్, ఉన్నత విద్యా వ్యవస్థలను బలోపేతం చేయడంలో అంతర్జాతీయ విద్యా విధానాల పాత్ర గురించి ప్రసంగించారు.ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనాకు చెందిన నిపుణులు నిర్వహించిన మరో ముఖ్యమైన సెషన్, ఏ× మరియు ఫిన్‌టెక్‌లో డిజైన్ థింకింగ్ అంశాలు" అనే అంశంపై దృష్టి సారించింది.విద్య మరియు పరిశ్రమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణలు మరియు సృజనాత్మక సమస్య-పరిష్కారం యొక్క




పెరుగుతున్న ప్రాముఖ్యతను ఇది హైలైట్ చేసింది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ఆధునిక విద్య తప్పనిసరిగా సాంకేతికత, పరిశోధన, పరిశ్రమల సహకారం మరియు ప్రపంచ అనుభవాన్ని ఏకీకృతం చేయాలని ఈ చర్చలు నొక్కిచెప్పాయి.ఈ సదస్సు నెట్‌వర్కింగ్, అంతర్జాతీయ సహకారం మరియు వినూత్న విద్యా ఆలోచనల మార్పిడికి ఒక అద్భుతమైన వేదికను అందించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అనుసంధానించబడిన మరియు విద్యార్థి-కేంద్రీకృత అభ్యాస విధానాలను అవలంబించడానికి సంస్థలను ప్రోత్సహించింది. డాక్టర్ ఎం. వెంకట సుబ్రహ్మణ్యం గారికి లభించిన ఈ గుర్తింపు, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణం అవ్వడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యారంగంలో దాని పెరుగుతున్న ఖ్యాతిని కూడా చాటింది.ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న పట్టభద్రులను తయారుచేయాలంటే విద్యారంగ భవిష్యత్తుఆవిష్కరణ,అంతర్జాతీయ సహకారం, సాంకేతిక పురోగతి, మరియు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందనే బలమైన సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డప్రతినిధి మే26 పల్లె వెలుగు**

నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుల కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.31,06,730 విలువైన చెక్కులను పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేయడం హర్షణీయమన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామనీ ఆమె తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం




**రుద్రవరం. పల్లె వెలుగు :**

వేసవిలో మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఉపాధి ఏపీవో గౌరీ బాయ్ తెలిపారు. మండలంలోని పేరూరు, రుద్రవరం, నాగులవరం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో నిర్మించిన నీటితొట్లలో మంగళవారం నీరు నింపారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు మండలంలోని ఆయా గ్రామాలలో 17 నీటి తొట్లు నిర్మించడం జరిగిందని, వేసవి దృష్ట్యా వాటిలో ఉపాధి సిబ్బంది నీరు నింపడం జరిగిందన్నారు. దీంతో వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చుకోవడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాలలోని రైతులు గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

# శ్రీ మద్దిలేటి స్వామి గోశాలకు పశుగ్రాసం అందజేత

**ఈవో రామాంజనేయులు**



**బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (మే 26 ):--**

బేతంచెర్ల మండలం ఆర్.ఎస్ రంగాపురం గ్రామశివారులో వెలిసిన శ్రీ మద్దిలేటి స్వామి సన్నిధి నందు నిర్వహిస్తున్న గోశాలకు మంగళవారం కె. రంగస్వామి వారి పిల్లల పేర్ల మీదుగా రుత్విక,మన్విస్ శ్రీ మద్దిలేటి నరసింహస్వామి గోసాలకు ఒక ట్రాక్టర్ వరిగడ్డిని ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఆలయ ఉప కమిషనర్,ఈవో రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీ మద్దిలేటి స్వామి సన్నిధిలో గోశాలకు భక్తులు ఇంకా ముందుకు వచ్చి గోశాలకు విరాళాలు, గోవులకు పశుగ్రాసం ఇచ్చి గోమాత కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేద పండితుడు జ్వాలా చక్రవర్తి , ఆలయ సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఉపాధి పనులు



**రుద్రవరం.పల్లె వెలుగు :**

రుద్రవరం మండలంలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఆలమూరు ,మందలూరు కోటకొండ ,యల్లావత్తుల, చిన్నకంబలూరు, పేరూరు,రుద్రవరం గ్రామాలతో పాటు ఆయా గ్రామాల పరిధిలోని పంట కాలువలలో ఉపాధి పనులు కూలీలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో కూలీలను ఉదయాన్నే వెళ్లి పనులు చేయాల్సిందిగా ఉపాధి అధికారులు సిబ్బంది కూలీలను హెచ్చరిస్తున్నారు. మండల కేంద్రమైన రుద్రవరంలో సుమారు 1500 మంది కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నట్లు ఉపాధి సిబ్బంది తెలుపుతున్నారు. పనులు జరిగే ప్రదేశంలో పనులు చేసిన తర్వాత చెట్ల కింద సేద తీరాలని కూలీలకు సూచిస్తున్నట్లు ఉపాధి అధికారులు తెలిపారు.

# పాణ్యం వైఎస్సార్సీపీ 'బీఎల్ఏ'ల కీలక అవగాహనా సమావేశం విజయవంతం







**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై దిశా నిర్దేశం**

**క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో గల కేవీఆర్ కన్వెన్షన్ హాల్ (హ్యాంగ్ అవుట్) నందు పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ ల కీలక అవగాహనా సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర గ్రామాలు, వార్డుల స్థాయిలో అత్యంత కీలకమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిక్షణ వచ్చే నెల 15-06-2026 నుండి 14-07-2026 వరకు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా బీఎల్ఏలు ప్రత్యేక చొరవ చూపాలి. అదే సమయంలో అనర్హులు లేదా తప్పుడు ఓట్లను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటి తొలగింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలి. పార్టీ తరపున ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేసి, ఓటర్ల జాబితా పూర్తి పారదర్శకంగా ఉండేలా కృషి చేయాలి." కాటసాని రామభూపాల్ రెడ్డి. ప్రముఖుల హాజరు. ఈ అవగాహనా కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, పాణ్యం నియోజకవర్గం అబ్జర్వర్ గుండం సూర్యప్రకాష్ రెడ్డి, వైఎస్సార్సీపీ పాణ్యం నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మహానాడు -2029 ఎన్నికలకు రోడ్ మ్యాప్ ప్రకటించనున్న చంద్రబాబు

**రెండు రోజుల పాటు జరగనున్న టీడీపీ మహానాడు**

**ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్, ఫిజికల్ పద్ధతిలో నిర్వహణ**

**'స్త్రీ శక్తి' ప్రధాన ఇతివృత్తంగా తీర్మానాలు, చర్చలు**

**పల్లె వెలుగు మే 26 :**

2029 ఎన్నికలకు రోడ్ మ్యాప్, కార్యకర్తలకు దిశానిర్దేశం. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్‌కు ఇదే తొలి మహానాడు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పండుగలాంటి మహానాడుకు సర్వం సిద్ధమైంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఓ సంప్రదాయంగా, చారిత్రక అవసరంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్, 2026 సంవత్సరానికి సరికొత్త రీతిలో, నూతన ఉత్తేజంతో జరగనుంది. బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు అమరావతి కేంద్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 'స్త్రీ శక్తి'ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఈ మహానాడును తీర్చిదిద్దారు. 44 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో ఎదురైన అనుభవాలను నెమరువేసుకుంటూ, వర్తమాన రాజకీయ పరిస్థితులను విశ్లేషించుకుని, 2029 ఎన్నికల లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణకు పదునుపెట్టేందుకు ఈ వేదికను సిద్ధం చేశారు. ఈ మహానాడు వేదికగా వచ్చే ఎన్నికలకు చంద్రబాబు రోడ్ మ్యాప్ ప్రకటించనున్నారు. వర్చువల్, ఫిజికల్ కలయికతో వినూత్నంగా...ఈసారి మహానాడు నిర్వహణలో టీడీపీ వినూత్న పంథాను అనుసరిస్తోంది. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నెల్లూరులో భారీ ఎత్తున నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు చర్యలు పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీనికి అనుగుణంగా, భారీ జన సమీకరణకు బదులుగా ఇంధనాన్ని ఆదా చేసే లక్ష్యంతో మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు భౌతికంగా పాల్గొంటాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 1,800కు పైగా క్లస్టర్ల నుంచి వర్చువల్‌గా పాలుపంచుకుంటారు. ఈ క్లస్టర్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలోనూ పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. 20 తీర్మానాలు... 2029కి రోడ్‌మ్యాప్ రెండు రోజుల మహానాడులో మొత్తం 20 తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవి 10, తెలంగాణకు 4, అండమాన్‌కు 1, ఉభయ రాష్ట్రాలకు వర్తించేవి 4 ఉన్నాయి. చివరిగా అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా 2029 సార్వత్రిక ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేసేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను ఈ మహానాడు వేదికగా ఆవిష్కరించనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయడం కూడా ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి. నాయకుల



ప్రసంగాలు... లోకేష్‌పై ప్రత్యేక ఆసక్తి. తొలి రోజు ఉదయం 9 గంటలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభోపన్యాసం చేస్తారు. పార్టీ ఆర్థిక వ్యవహారాల నివేదికను సమర్పించిన తర్వాత, చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేస్తారు. 'స్త్రీ శక్తి', 'కార్యకర్తే అధినేత', 'పేదల సేవ' వంటి అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తారు. రెండో రోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడంతో కార్యక్రమాలు మొదలవుతాయి. 'తెలుగుజాతి విశ్వఖ్యాతి', 'అన్నదాతకు అండగా', 'విధ్వంసం నుంచి వికాసం వైపు', 'సంపద సృష్టి' వంటి పలు కీలక అంశాలపై చర్చలు, తీర్మానాలు ఉంటాయి. చంద్రబాబు ముగింపు ఉపన్యాసంతో మహానాడుకు తెరపడుతుంది. ఈ మహానాడులో మరో ప్రత్యేక ఆకర్షణ నారా లోకేష్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన పాల్గొంటున్న తొలి మహానాడు ఇదే కావడంతో, ఆయన ప్రసంగంపై పార్టీ శ్రేణుల్లోనే కాక, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొంది. చివరిగా అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా 2029 సార్వత్రిక ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేసేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను ఈ మహానాడు వేదికగా ఆవిష్కరించనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయడం కూడా ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి. నాయకుల ప్రసంగాలు... లోకేష్‌పై ప్రత్యేక ఆసక్తి. తొలి రోజు ఉదయం 9 గంటలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభోపన్యాసం చేస్తారు. పార్టీ ఆర్థిక వ్యవహారాల నివేదికను సమర్పించిన తర్వాత, చంద్రబాబు 'స్త్రీ శక్తి', 'కార్యకర్తే అధినేత', మొత్తంగా ఈ మహానాడు ద్వారా చేస్తారు.

# ఆస్తి వివాదంలో మహిళ హత్య కేసు ముగ్గురు అరెస్టు



**హోళగుంద పల్లె వెలుగు మే 26**

హోళగుంద మండలం సులువాయి గ్రామంలో ఆస్తి వివాదం ఓ మహిళ ప్రాణాలు తీసింది. కుటుంబ భూమి విషయంలో నెలకొన్న విభేదాలు చివరకు హత్యకు దారితీయగా, ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సులువాయి గ్రామానికి చెందిన యల్లమ్మ (45)ను ఈ నెల 21వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులే హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. మృతురాలి కుమార్తె గుండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హోళగుంద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో గాదిలింగప్పకు ఇద్దరు భార్యలు ఉన్నట్లు, మొదటి భార్య మల్లమ్మకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా, రెండో భార్య యల్లమ్మకు ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గాదిలింగప్ప పేరిట ఉన్న నాలుగున్నర ఎకరాల భూమి విషయంలో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవని తెలిపారు. భూమి పంపకాలపై గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినప్పటికీ వివాదం పరిష్కారం కాలేదని, మొత్తం భూమి తమకే కావాలని మల్లమ్మ, ఆమె కుమారులు శేకన్న, చిన్న గాదిలింగలు ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో యల్లమ్మను అడ్డుగా భావించిన నిందితులు దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. శేకన్న వేట కొడవలితో దాడి చేయడంతో యల్లమ్మ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితులైన శేకన్న, మల్లమ్మ, చిన్న గాదిలింగలను 26వ తేదీన ఆలూరు ఎల్లార్తి రహదారిలోని అరికెర క్రాస్ సమీపంలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి వేట కొడవలి, రక్తపు మరకలున్న బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# నెమళ్ళకుంటలో సంచార వైద్య చికిత్స



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 26:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నెమళ్ళకుంట గిరిజన గూడెంలో మంగళవారం సంచార వైద్య చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. మహిళా వైద్యాధికారి హేమంతా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించారు. బాలికలకు కౌమార దశ నుండి టీకాలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధి రాకుండా కట్టడి చేసే పరిస్థితి ఉందన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించాలని వైద్యాధికారి హేమంతా విజ్ఞప్తి చేశారు

# మహానంది మండలంలో జీలుగ విత్తనాల పంపిణీ:ఏవో

**మహానంది,పల్లె వెలుగు**



మహానంది మండలంలో మంగళవారం నుంచి జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీకి పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఏవో మాట్లాడుతూ.. జీలుగలు కేజీ రూ.160 కాగా అందులో సబ్సిడీ పోగా రైతు కేజీకి రూ.80 చెల్లించవలసి ఉంటుందన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ లింక్ ఫోను నెంబర్తో సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. జీలుగ కావలసిన రైతులు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్ర వేయవలసి తీసుకోవాలన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహానాడు విజయవంతం చేయండి

**టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ కాసిం వలి**



**నందవరం పల్లె వెలుగు మే 26**

నందవరం మండల కేంద్రం లో మరియు నాగలదిన్నె లో నిర్వహించే,మే 27 & 28 తేదీలలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయంగా నిలపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశాలకు ముఖ్య క్లస్టర్ ఇంచార్జులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గం కమిటీ సభ్యులు, మండల కమిటీ మరియు గ్రామ కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, ఖూాలు, నాయకులు, కార్యకర్తలు, సీనియర్ చీ= అభిమానులు, అనుబంధ కమిటీ సభ్యులు తప్పక హాజలై మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్డు మరియు పసుపు చొక్కాతో తప్పక హాజరు కావాలని నాయకులు సూచించారు. లొకేషన్స్ నాగలదిన్నె మిట్ట సోమపురం రోడ్డు సొసైటీ గూడెం హాల్ సచివాలయం నందు ప్రతి కార్యకర్తే పార్టీకి బలం. మహానాడు విజయమే తెలుగుదేశం విజయానికి నాంది. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మహానాడు ను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని పది పంచాయతీలు నాలుగు యూనిట్ సభ్యులు 29 బూతు కన్వీనర్లకు ఈ సభను పూర్తిచేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు



ఆక్వా రైతులకు భారీ ఊరట. కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ. అధికారులకు కీలక ఆదేశాలు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లూ ఎకానమీ దిశగా అడుగులు వేస్తూ ఆక్వా రైతులకు భారీ ఊరట కల్పించారు. కొత్త ఆక్వా కనెక్షన్లకు కూడా విద్యుత్ సబ్సీడీ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం యూనిట్‌కు రూ.1.50 చొప్పున ఇస్తున్న విద్యుత్ సబ్సిడీని కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకు కూడా వర్తింపజేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే 50 వేల కనెక్షన్లకు ప్రభుత్వం ఏటా రూ.1,100 కోట్ల సబ్సిడీ భరిస్తోందని, తాజా నిర్ణయంతో మరో రూ.188 కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆక్వా సాగవుతున్న 4 లక్షల ఎకరాలనూ ఆక్వా జోన్ పరిధిలోకి తేవాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఆక్వా రంగాన్ని 'బ్లూ ఎకానమీ'గా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. నాణ్యత ధృవీకరణ, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు రూ.240 కోట్ల వ్యయంతో 200 అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి స్థానిక మత్స్యకారుల ఆదాయం పెంచాలని ఆక్వా రంగాన్ని 'బ్లూ ఎకానమీ'గా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. నాణ్యత ధృవీకరణ, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కోట్ల వ్యయంతో అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో చేపల పెంపకాన్ని ఆక్వా రంగాన్ని 'బ్లూ ఎకానమీ'గా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. నాణ్యత ధృవీకరణ, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కోట్ల వ్యయంతో అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో చేపల పెంపకాన్ని పేర్కొన్నారు. రాష్ట్రంలోనినియోజకవర్గాల్లో ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసి, 'డిజి రైతు బజార్' యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాకు ఏపీ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: ప్రొఫెసర్ నాగేశ్వర్

**తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసిన ప్రొఫెసర్ నాగేశ్వర్**

**నోటీసులు వచ్చినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ**



వివాదాస్పద వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు వెల్లడి. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు కోరిన నాగేశ్వర్. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మంగళవారం తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఆంధ్రప్రదేశ్ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు అందలేదని స్పష్టం చేశారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం, తప్పుడు సమాచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు ఆయన వివరించారు. ఇటీవల ఒక టీవీ చర్చా కార్యక్రమంలో పవన్ కల్యాణ్, అమిత్ షా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించి నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను తాను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో జనసేన నాయకుల ఫిర్యాదులతో కాకినాడ, మచిలీపట్నం వంటి ప్రాంతాల్లో ఆయనపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ క్రమంలో నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వెళ్లారంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను ఏపీ ప్రభుత్వం అప్పుడే ఖండించింది. తాజాగా ప్రొఫెసర్ నాగేశ్వర్ స్వయంగా తనకు నోటీసులు రాలేదని చెప్పడంతో ఈ వదంతులకు తెరపడినట్లయింది.

# ఈడీ విచారణకు హాజరైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భార్య, కుమారుడు



లిక్కర్ స్కామ్ లో విచారణ వేగవంతం చేసిన ఈడీ. ఈడీ అధికారులకు తమ ఆస్తుల వివరాలను అందించామన్న మోహిత్ రెడ్డి. తమ కుటుంబం సంపాదించిన ప్రతి రూపాయి కష్టార్జితమేనని వ్యాఖ్య?. ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన విచారణను మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో జరిగిన మనీలాండరింగ్ ఆరోపణలపై దృష్టి సారించిన ఈడీ... వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల మేరకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భార్యతో పాటు ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈరోజు ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఈడీ అధికారులు అడిగిన తమ ఆస్తుల వివరాలన్నింటినీ పూర్తిస్థాయిలో అందజేశామని, దర్యాప్తుకు తమ వంతుగా పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపారు. తమ కుటుంబం సంపాదించిన ప్రతి రూపాయీ కష్టార్జితమే తప్ప... అందులో ఎలాంటి అక్రమ సంపాదన లేదని స్పష్టం చేశారు. ఏపీ సిట్ కేవలం కక్షపూరితంగానే తమపై కేసులు నమోదు చేసిందని ఆయన ఆరోపించారు. ముడుపుల సొమ్ముతో తాము ఆస్తులు కొనుగోలు చేశామనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, ఈ కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. తాము సంపాదించిన ప్రతి పైసా సక్రమమైనదేనని పేర్కొన్నారు.సంపాదించిన ప్రతి రూపాయీ కష్టార్జితమే తప్ప... అందులో ఎలాంటి అక్రమ సంపాదన లేదని స్పష్టం చేశారు. ఏపీ సిట్ కేవలం కక్షపూరితంగానే తమపై కేసులు నమోదు చేసిందని ఆయన ఆరోపించారు. ముడుపుల సొమ్ముతో తాము ఆస్తులు కొనుగోలు చేశామనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, ఈ కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. తాము సంపాదించిన ప్రతి పైసా సక్రమమైనదేనని పేర్కొన్నారు. సంపాదించిన ప్రతి రూపాయీ కష్టార్జితమే తప్ప... అందులో ఎలాంటి అక్రమ సంపాదన లేదని స్పష్టం చేశారు. ఏపీ సిట్ కేవలం కక్షపూరితంగానే తమపై కేసులు నమోదు చేసిందని ఆయన ఆరోపించారు. ముడుపుల సొమ్ముతో తాము ఆస్తులు కొనుగోలు చేశామనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, ఈ కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. తాము సంపాదించిన ప్రతి పైసా సక్రమమైనదేనని పేర్కొన్నారు. సంపాదించిన ప్రతి రూపాయీ కష్టార్జితమే తప్ప... అందులో ఎలాంటి అక్రమ సంపాదన లేదని స్పష్టం చేశారు. ఏపీ సిట్ కేవలం కక్షపూరితంగానే తమపై కేసులు నమోదు చేసిందని ఆయన ఆరోపించారు. ముడుపుల సొమ్ముతో తాము ఆస్తులు కొనుగోలు చేశామనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, ఈ కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. తాము సంపాదించిన ప్రతి పైసా సక్రమమైనదేనని పేర్కొన్నారు.

# రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడి అరెస్ట్



తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే యువకుడి ఆత్మహత్య కేసు. తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేసిన అనంతపురం రూరల్ పోలీసులు. జైపాల్ రెడ్డి అనే మరో వ్యక్తి కూడా అరెస్ట్. అనంతపురం జిల్లా రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాప్తాడు నియోజకవర్గ వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు, ఆ పార్టీ నేత తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని అనంతపురం రూరల్ పోలీసులు ఈ ఉదయం అరెస్ట్ చేశారు. 2025లో చోటుచేసుకున్న తోపుదుర్తి గ్రామానికి చెందిన తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే యువకుడి ఆత్మహత్య కేసు వ్యవహారంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. రాజశేఖర్ రెడ్డితో పాటు జైపాల్ రెడ్డి అనే మరో వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అనంతపురం డీఎస్పీ శ్రీనివాసులు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కేసు పూర్తి వివరాల్లోకి వెళితే... గతంలో మృతుడు మహేశ్వర్ రెడ్డి సామాజిక మాధ్యమాల్లో అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వర్గానికి వ్యతిరేకంగా కొన్ని పోస్టులు పెట్టాడు. ఈ కారణంతో తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి సదరు యువకుడిని తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ బెదిరింపులను తట్టుకోలేకనే మహేశ్వర్ రెడ్డి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి మలిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లుగా చెబుతున్న కొన్ని ఆడియోలు, వీడియో ఆధారాలను కూడా ఆయన పోలీసులకు సమర్పించారు. ఈ ఘటనపై మొదట రైల్వే పోలీసులు కేసు నమోదు చేయగా, కేసు తీవ్రత దృష్ట్యా అనంతపురం రూరల్ పోలీసులు, రాప్తాడు పోలీసులు సంయుక్తంగా లోతైన విచారణ చేపట్టారు. ఈ విచారణలో లభించిన ఆధారాల ప్రాతిపదికన మంగళవారం ఉదయం నిందితులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలను రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి సదరు యువకుడిని తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ విచారణలో లభించిన ఆధారాల ప్రాతిపదికన మంగళవారం ఉదయం నిందితులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలను రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి సదరు యువకుడిని తీవ్రంగా బెదిరింపులను తట్టుకోలేకనే మహేశ్వర్ రెడ్డి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి మలిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లుగా చెబుతున్న కొన్ని ఆడియోలు, వీడియో ఆధారాలను కూడా ఆయన పోలీసులకు సమర్పించారు. ఈ ఘటనపై మొదట రైల్వే పోలీసులు కేసు నమోదు చేయగా, కేసు తీవ్రత దృష్ట్యా అనంతపురం రూరల్ పోలీసులు, రాప్తాడు పోలీసులు సంయుక్తంగా లోతైన విచారణ చేపట్టారు. ఈ విచారణలో లభించిన ఆధారాల ప్రాతిపదికన మంగళవారం ఉదయం నిందితులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలను రూరల్ పోలీసులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి సదరు యువకుడిని తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ బెదిరింపులను తట్టుకోలేకనే మహేశ్వర్ రెడ్డి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి మలిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లుగా చెబుతున్న కొన్ని ఆడియోలు, వీడియో ఆధారాలను కూడా ఆయన పోలీసులకు సమర్పించారు. ఈ ఘటనపై మొదట రైల్వే పోలీసులు కేసు నమోదు చేయగా, కేసు తీవ్రత దృష్ట్యా అనంతపురం రూరల్ పోలీసులు, రాప్తాడు పోలీసులు సంయుక్తంగా లోతైన విచారణ చేపట్టారు. ఈ విచారణలో లభించిన ఆధారాల ప్రాతిపదికన మంగళవారం ఉదయం నిందితులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలను రూరల్ పోలీసులు ఈ అరెస్ట్ వ్యవహారం ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఢిల్లీ క్వాడ్ సమావేశం- చతుష్టయ మైండ్‌గేమ్




మహాభారతంలో నలుగురిని దుష్ట చతుష్టయం అని పిలిచారు. వారు దుర్మార్గానికి పాల్పడ్డారు గనుక దుష్ట అని విశేషణాన్ని చేర్చారు. అమెరికా,భారత్, జపాన్, ఆస్ట్రేలియా భద్రత చర్చలు జరపాలని నిర్ణయించు కున్నందున చతుర్భుజ భద్రతా సంప్రదింపులు(క్వాడ్రలేటరల్ సెక్యూరిటీ డైలాగ్-క్వాడ్) అని పేరు పెట్టారు. పదే పదే అంత పెద్ద పేరుతో పలకలేం గనుక చతుష్టయం అందాం. మంగళవారం నాడు మన విదేశాంగమంత్రి జై శంకర్ ఆహ్వానం మేరకు చతుష్టయ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఢిల్లీలో జరిగింది. లోపల ఏం మాట్లాడుకున్నారో పైకి ఏం చెప్పారన్నదాని గురించి పెద్దగా బుర్రలు బద్దలు చేసుకోనవసరం లేదు. ముందుగా ఈ సమావేశం గురించి పెద్దగా చర్చలు కూడా జరగలేదు గనుక సాదాసీదా సమావేశంగానే మీడియా భావించిందని చెప్పాలి. ఈ సందర్భంగా కొత్తగా చెప్పిన అంశాలు కూడా ఏమీ లేవు. పైకి ఏమి చెప్పినా దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా నౌకారవాణా జరగాలన్నది ఈ కూటమి అజెండాలో ఒకటి. ప్రపంచాన్ని పక్కదారి పట్టించేందుకు లేని సమస్యను ఉన్నట్లుగా చూపే ఒక మైండ్ గేమ్. సోవియట్ యూనియన్‌తో ఐరోపాకు ముప్పు పొంచి ఉందంటూ నాటో కూటమిని ఏర్పాటు చేసినట్లుగానే ఆ ప్రాంతంలో చైనా ముప్పు గురించి ప్రచారం జరుగుతున్నది. చిత్రం ఏమిటంటే ఎవరైతే ఈ డిమాండ్ చేస్తున్నారో ఆ దేశాల్లో ఒకటైన అమెరికా తన ఇరుగూ కాదు పొరుగూ కాదు, ఖండమూ కాదు, పదివేల కిలో మీటర్లకు పైగా దూరంలో ఉన్న హోర్ముజ్ జలసంధిలో ఆయుధాలను చూపి నౌకల దిగ్బంధాన్ని అమలు జరుపుతూ మరోవైపు చైనా పెరటితోట వంటి దక్షిణ చైనా సముద్రం గురించి తేల్చాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఇంతవరకు ఏ ఒక్క నౌకనూ అడ్డుకున్న ఉదంతం లేదు. నిజానికి చతుష్టయ కూటమి దేశాల మధ్య అవగాహన తప్ప ఎలాంటి ఒప్పందమూ లేదు. తొలుత 2002 భారత్ మినహా మూడు దేశాలు త్రిపక్ష కూటమిగా ఏర్పడ్డాయి. తరువాత ఐదేండ్లకు భారత్ చేరింది. దీన్ని మరికొన్ని దేశాలను కలుపుకొని విస్తరించాలని చూసినప్పటికీ ఏ దేశమూ ముందుకు రాలేదు. తరువాత పదేండ్ల పాటు దాన్ని గురించి పెద్దగా పట్టించుకోలేదు. 2017 నుంచి క్రమం తప్పకుండా సమావేశాలు, ప్రకటనలు చేస్తున్నారు. 2021 నుంచి ఏటా ఒక సభ్యదేశంలో కూటమి అగ్రనేతల సమావేశాలు, దానికి ముందు విదేశాంగ మంత్రుల సన్నాహక సంప్రదింపులు జరుపుతున్నారు. ఆరుసార్లు అధినాయక సభలు జరగ్గా రెండుసార్లు వీడియో కాన్ఫరెన్సులు, రెండుసార్లు జపాన్‌లో, మరో రెండుసార్లు అమెరికాలో జరిగాయి. 2024జూన30 నుంచి జూలై రెండవ తేదీ వరకు కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం వాషింగ్టన్ డిసిలో జరిగింది. డోనాల్డ్ ట్రంప్ మనతో సహా అనేక దేశాలపై పన్నుల యుద్ధం ప్రకటిం చటంతో గతేడాది సమావేశం జరగలేదు. తనకు వ్యతిరేకంగా జతకట్టడటంగా చైనా పరిగణిస్తుండగా, ఆసియా నాటో కూటమి అని రష్యా అంటున్నది, ఐరోపా దేశాలు సమర్ధిస్తున్నాయి. పైకి ఎవరు ఏమి చెప్పినప్పటికీ చైనాను అడ్డుకొనేందుకే అన్నది స్పష్టం.

దక్షిణ చైనా సముద్రంలోనికొన్ని దీవుల గురించి జపాన్, మరికొన్ని దేశాలు వివాదపడుతున్నాయి. అయితే ఏ ఒక్కదేశపు నౌకనూ చైనా మలేసి(అడ్డుకున్న)న ఉదంతం లేదు. అయినప్పటికీ స్వేచ్ఛా రవాణా పేరుతో అమెరికా నాటకం ఆడుతోంది. ఇతర దేశాలను కూడగట్టేందుకు చూస్తోంది. ఆసియా'పసిఫిక్ లేదా ఇండో' పసిఫిక్ ప్రాంతంలో తమ పెత్తనం సాగాలన్నది దాని అసలు లక్ష్యం. ఇరాన్-అమెరికా మధ్య తలెత్తిన పోరు నేపథ్యంలో సంధి గురించి చర్చలు ఒకవైపు మరోవైపు విదేశాంగ మంత్రుల సమావేశాలు ఢిల్లీలో జరిగాయి. అమెరికా మంత్రి మార్కో రూబియో, జపాన్ మంత్రి టోషిమిట్సు మోటెగీ, పెనీ వాంగ్(ఆస్ట్రేలియా) పాల్గొంటుండగా జై శంకర్ అధ్యక్షత వహించారు. నాలుగు రోజుల పర్యటనకు వచ్చిన రూబియో ఇండో-పసిఫిక్ ప్రాంతం స్వేచ్ఛగా, అందరికీ అందుబాటులో ఉండాలని చెప్పాడు. ఇలాంటి సమావేశాలను భావసారూప్యత కలిగిన దేశాలతో ఏదో మొక్కుబడిగా జరపటం కాకుండా అనేక అంశాల్లో భాగస్వాములుగా కొనసాగాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. నౌకా రవాణా, కీలకమైన ఖనిజాలు,లోహాల వంటి అంశాలపై నిర్దిష్ట కార్యాచరణకు పూనుకుంటామని రూబియో అన్నాడు. ఈ ఏడాది ముగిసేలోగా నలుగురు అగ్రనేతల భేటీ ఉంటుందన్నాడు. గతేడాది వాషింగ్టన్‌లో జరిగిన సమావేశ చర్చల కొనసాగింపు ఉంటుందని మన విదేశాంగశాఖ ఢిల్లీ సమావేశం గురించి చెప్పింది. చతుష్టయ కూటమి లక్ష్యాలుగా ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, చట్టబద్ధమైన పాలన వంటి కబుర్లు చెబుతున్నది. వీటన్నింటినీ అమెరికా ఉల్లంఘిస్తున్నది. చట్టబద్ధంగా ఎన్నికైన వెనెజులా అధ్యక్షుడు మదురోను అమెరికా కిడ్నాప్ చేసి తమ దేశానికి తీసుకుపోయి తప్పుడు కేసులతో విచారణ జరుపుతున్నది. అక్కడ ఉన్న చమురు సంపదలన్నింటినీ తన దేశ కంపెనీలకు అప్పగించింది. ఇరాన్‌లో ఉన్న ఎన్నికైన ప్రభుత్వాన్ని తొలగించి వేరే పాలకులను ఏర్పాటు చేస్తామని వాషింగ్టన్ బహిరంగంగా ప్రకటించటమేగాక దానిలో భాగంగా సుప్రీం నేత ఖమేనీ, ఇతర అనేక మందిని చంపివేయటంతో పాటు దాడులు కూడా చేసిన సంగతి తెలిసిందే. గాజాలో మారణకాండకు పాల్పడిన ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని బరితెగించి సమర్ధించిన అమెరికా మానవహక్కుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలను వల్లించినట్లే. ఇది సైనిక కూటమి కాదని చెప్పినప్పటికీ మన దేశ ఆధ్వర్యంలో నాలుగు దేశాల మిలిటరీ మలబార్ సైనిక విన్యాసాలు జరిపాయి. చైనాను కట్టడి చేయాలని నాలుగుదేశాల నేతలకూ ఉన్నప్పటికీ పిల్లిమెడలో గంటకట్టేదెవరన్న సమస్య ఉంది. ఆర్థిక రంగాల్లో సహకరించుకొనేందుకు అనేక వేదికలు ఉన్నప్పటికీ ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఉన్నారు. ఒక వ్యవస్థను ఏర్పాటు చేయలేకపోయాయి. ఆర్థిక, మిలిటరీ రంగాలలో ఏ ఒక్క దేశానికీ పోలిక లేదు, అసమానతలు ఉన్నాయి. చైనా వ్యతిరేకతను ముందుకు తీసుకుపోయి తెగేంతవరకు లాగేందుకు ఎవరూ సిద్ధంగా లేరు ప్రత్యేకించి భారత్, ఆస్ట్రేలియాలు అలాంటి వైఖరిని కనపరిచాయి. ఆర్థిక రంగంలో మిగిలిన మూడు దేశాలను నమ్ముకున్న భారత్‌కు ఆశించిన మేరకు పెట్టుబడులు రాలేదు. దీంతో గాల్వన్‌లోయ ఉదంతాల తరువాత ఐదేండ్ల పాటు నామమాత్ర సంబంధాలను మాత్రమే కొనసాగించిన మనదేశం ఇప్పుడు పెట్టుబడులకు ఆహ్వానం పలకటంతో సహా సాధారణ సంబంధాలను పునరుద్ధరించుకుంది. అటువంటపుడు చైనా వ్యతిరేకత అనే ఎర్రగీతను దాటి ముందుకు పోయే స్థితి లేదు. తక్షణం పరిష్కరించాలని భావిస్తున్న ప్రాంతీయ సమస్యల తీవ్రతను తగ్గించే అవకాశాలు కూడా లేవని ఇన్ని సంవత్సరాల అనుభవం నేర్పింది. పశ్చిమాసియాలో ఇరాన్‌పై దాడి చేసి దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియక అమెరికా గిలాగిలా కొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. అమెరికాకు ఏ ఒక్క దేశమూ మద్దతుగా నిలవకపోగా ఇరాన్‌కు మద్దతుగా చైనా వ్యవహరిస్తున్నది, భద్రతా మండలిలో దాన్ని కాపాడిన తీరు తెలిసిందే.ˇతుర్భుజ భద్రతా చర్చల పేరుతో వ్యవహరిస్తున్నవారు ఇప్పుడు ఇతర అంశాల మీద కేంద్రీకరించటాన్ని బట్టి ఈ కూటమి దేశాలు ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రత వెల్లడి అవుతున్నది. కొందరు సాధువులు రాత్రికి ఒక చోట చేరి ప్రతి రోజూ గంజాయిదమ్ము కొట్టేవారు. అది తలకు ఎక్కగానే తెల్లవారిన తరువాత అది చేయాలి ఇది చేయాలి, ఈ బతుకు ఎంతకాలం అంటూ ప్రగల్భాలు పలికేవారట. తెల్లారేసరికి దమ్ముదిగి ఎవరి కర్రా బుర్రా తీసుకొని వారు ఊరు మీదకు వెళ్లేవారు. చైనా పేరు పెట్టకుండా దాన్ని ఉద్దేశించి ఆర్థికబలవంతం, ధరల తిమ్మినిబమ్మిని,సరఫరా వ్యవస్థల విచ్ఛిన్నం, అక్రమ మార్కెట్ పద్ధతులు, కీలకమైన ఖనిజాల ఉత్పత్తి మీద కేంద్రీకరణ వంటి చర్యలకు పాల్పడుతున్న దేశాలంటూ ధ్వజమెత్తుతూ ప్రతి సమావేశంలో మాట్లాడుతుంటారు. నాలుగు దేశాల నేతలు సమావేశమైనపుడు పరోక్షంగా చైనా మీద మాటలదాడిలో ఎవరూ తక్కువ తినటం లేదన్నది గతసమావేశాల తీరుతెన్నులు స్పష్టం చేశాయి. చైనా నుంచి తలెత్తిన ముప్పు పేరుతో చేస్తున్న ప్రచారానికి దానితో సంబంధాలకు ఎక్కడా పొంతన ఉండటం లేదు. అలాంటి దేశంతో లావాదేవీలు తగ్గించుకోక పోగా ఇంకా పెంచుకొనేందుకు ప్రతిదేశమూ విడివిడిగా ప్రయత్నాలు చేస్తున్నది. ఉదాహరణకు 2014లో మనదేశంతో వాణిజ్య లావాదేవీల్లో చైనా 38 బిలియన్ డాలర్ల మేరకు మిగులు ఉండగా 2026నాటికి 116 బిలియన్ డాలర్లకు చేరింది. చైనా వస్తువుల దిగుమతుల్లో నరేంద్రమోడీ తన రికార్డులను తానే బద్దలు కొట్టుకున్నారు. గతేడాది ట్రంప్ మనపై పన్నుల దాడి ప్రారంభించినపుడు నరేంద్రమోడీ చైనా పర్యటనలో షీ జిన్‌పింగ్, పుతిన్‌తో కలసి అవసరమైతే తాము ఏకమౌతామనే సంకేతాన్ని ఇచ్చిన సంగతిని ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి.

# విదేశీ తీరంలో విశ్వాస భంగం



సత్యానంతర ప్రపంచం (అనే పోస్ట్ ట్రూత్ వరల్డ్)తో సమస్య ఏమంటే దానికో ఎక్స్‌పైరీ తేదీ వుంటుంది. నిజాలను కొంత కాలం కప్పిపుచ్చవచ్చు గానీ ఎల్లకాలం తొక్కిపట్టడం కుదిరేపని కాదు. అంతిమంగా సత్యమే జయిస్తుంది. మనం ఆ దశకు చేరుకుంటున్నట్టు కనిపిస్తుంది. ఆ సూచనలు స్పష్టంగానే గోచరిస్తున్నాయి. భారతీయ పౌరులు కడుపులు కట్టుకోవాలని, గట్టి పొదుపు చర్యలు పాటించాలనీ ప్రధానమంత్రి స్వయంగా సుస్పష్టమైన భాషలో ప్రకటిస్తున్నారంటే అర్థమదే. కానీ అంతకంటే తీవ్రమైన విధ్వంసకర సంకేతం సుదూరంలోని స్కాండినేవియా నుంచి వచ్చింది. ప్రస్తుతం భారత ప్రధాని జరుపుతున్న విదేశీ పర్యటన తొలి పాదంలో నెదర్లాండ్స్ ప్రధానమంత్రి భారత ప్రజాస్వామ్యంలో ఆందోళనకర అంశాలను గురించి ప్రస్తావించారు. అంతకం తకూ పత్రికా స్వేచ్ఛ క్షీణించిపోవడం, మైనార్టీ ప్రజల మానవ హక్కుల దుస్థితి వంటి వాటి గురించి ఆందోళన వెలిబుచ్చారు. అయితే ఆఖరి దెబ్బ నార్వేలో తగిలింది. మీడియా గోష్టిలో భారత ప్రధానిని పత్రికా ప్రతినిధులు ఈ విషయంలో తమ ప్రశ్నలకు జవాబు దాటేయడాన్ని నిష్కర్షగా నిలదీశారు. మమ్మల్ని ఆహ్వానించి అడిగితే చెప్పకపోవడమేమిటని ఆగ్రహించారు. ఇది నిస్సందేహంగా ప్రధాని, ఆయన ప్రభుత్వ విశ్వసనీయతకు తీవ్రమైన దెబ్బ కావడమేగాక, సత్యానంతర ప్రపంచాన్ని అది వెంట తరుముతుంటుంది. కార్పొ రేట్ మీడియా ఆసరాతో నిర్మించుకున్న సుఖప్రదమైన కల్పిత ప్రచార ప్రపంచం అసలు రంగు చెబుతుంది. ప్రజాస్వామ్యాన్ని సజీవం గా ప్రతిధ్వనింపజేసే జటిల మైన ప్రశ్నలను తొక్కిపట్టే పరిస్థితిని సవాలు చేస్తుంది. విదేశాంగ శాఖ ఎంత తెలివిగా మసి పూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేసినా దాచేస్తే దాగని కొన్ని ప్రశ్నలు మాయమైపోవు. పైగా ఇదెక్కడో సుదూరంలో ఓస్లోలో జరిగింది. కనక మామూలుగా అలవాటైన ద్రోహులు, జాతి వ్యతిరేకులు అంటూ ముద్రలేసి తోసేయడం చెల్లుబాటు కాదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ సైనిక దురాక్రమణ, దానికి న్యాయమైన ప్రతిఘటన నేపథ్యంలో హర్మూజ్ జలసంధిలో చమురు సరఫరా గొలుసుకట్టు తెగిపోయినట్టయింది. ఈ సైనిక దురాక్రమణకు ముందు ప్రధాని మోడీ తన ఆప్తమిత్రుడనబడే డోనాల్డ్ ట్రంప్‌తో అలింగనాలు, నెతన్యాహుతో దోస్తానాల ప్రహ సనాలు ఎన్ని చేసినా, ఈ రెండు దేశాల దుష్ట కూటమితోనే కనిపించినా భారత దేశం మాత్రం తీవ్రాతి తీవ్రమైన దెబ్బలు తినక తప్పడం లేదు. విశ్వసనీయత అనేది ప్రత్యక్ష అనుభవం నుంచి ఉద్భవిస్తుంది గానీ కట్టుకథల నుంచి కాదు. సైనిక సంఘర్షణల క్రమాన్ని ఏ దౌత్య కసరత్తులూ మార్చలేవు. ఇండియా ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్‌ల పక్కన నిలబడటం వల్ల అదివరలో అలీనోద్యమ నాయకురాలుగా భారత దేశానికిగల ప్రతిష్ట ఒక్క దెబ్బతో తుడిచిపెట్టుకు పోయింది. ఇది ఎంత దూరం పోయిందంటే ఈ వివాద పరిష్కారం కోసం జరిగే సంప్రదింపుల నిర్వహణలో పాకిస్తాన్ ఒక స్థానం సంపాదించగలిగింది. వందల కోట్ల మంది భారతీయులమైన మనకు ప్రత్యేకించి ఆందోళన కలిగించేదేమంటే కాదనలేని ఈ తీవ్ర సంక్షోభం ప్రభావం ప్రజలపై రుద్దాలని ప్రధానమంత్రి ప్రయత్నిస్తున్న తీరు. పొంచి వున్న ఈ సంక్షోభం ఏదో యుద్ధం వల్ల, కోవిడ్ వల్ల కలిగినట్టు ఆయన చిత్రిస్తున్నారు. ప్రతిపక్షాల సంగతి అలా వుంచి నిశితమైన విశ్లేషకులు కూడా ఈ వాదనను చీల్చి చెండాడుతున్నారు. నిజానికి భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం మోడీ ప్రభుత్వ విధానాలకే అద్దం పడుతున్నది. ఉధృతంగా అమలు చేసిన నయా ఉదారవాద దాడులు విస్తారమైన శ్రమజీవుల ఆదాయాల స్థాయిని, పొదుపునూ దారుణంగా దిగజార్చాయి. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం నిస్సిగ్గుగా సాగిలబడటం వల్ల ఆశ్రిత పెట్టు బడిదారీ విధానం మున్నెన్నడూ లేని స్థాయికి చేరింది. ప్రభుత్వ రంగ సంస్థలను విచ్ఛిన్నం చేయడం, వాటి ఆస్తులను, ప్రకృతి వనరులనూ ఇదే కార్పొరేట్ బాబుల హక్కు భుక్తం చేయడం వల్ల దేశంలో వస్తువుల గిరాకీ, ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయాయి.

# ఇంధన ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆందోళన

గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు రిక్షా తొక్కి నిరసన.

నవతెలంగాణ-హైదరాబాద్: సామాన్య ప్రజలపై పెట్రోలు ధరల మోత మోగుతుంది. ఒకే నెలల్లో నాలుగుసార్లు ఇంధన ధరలను పెంచింది మోడీ ప్రభుత్వం. బీజేపీ ప్రభుత్వ నిర్ణయంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వెలువెత్తుతుంది. తాజాగా చమురు రేట్ల ధరల పెంపును నిరసిస్తూ, పెంచిన పెట్రోల్, డీజిల్ రేట్లను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు రిక్షా తొక్కి నిరసన తెలియజేసింది. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు రేట్లు తగ్గుతుంటే కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధం పేరు చెప్పి ఆదానీ, అంబానీల లాభాల కోసం ఇంధన ధరలు పెంచి, సామాన్య ప్రజలపై భారం వేస్తోందని ఆ పార్టీ నేతలు మండిపడ్డారు.



# రాష్ట్ర ఖజానాకు మద్యమే మార్గమా



రాష్ట్ర ఖజానాకు కాసుల వర్షం కురిపిస్తున్న ప్రధాన వనరుల్లో మద్యం ఆదాయం అగ్రస్థానంలో నిలుస్తోంది. ఒకవైపు ప్రభుత్వానికి భారీ ఆదాయం వస్తుండగా, మరోవైపు అదే మద్యం లక్షలాది కుటుంబాల జీవితాల్లో విషాదాన్ని నింపుతోంది. ప్రజల ఆరోగ్యం, కుటుంబ ఆర్థిక స్థితి, సామాజిక భద్రతలు దెబ్బతింటున్నా పాలక వ్యవస్థ మాత్రం మద్యం ద్వారా వచ్చే ఆదాయంపైనే అధికంగా ఆధారపడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. రాష్ట్రంలో మద్యం విక్రయాలు ప్రతి ఏడాది కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 202526 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.44,557 కోట్లకు చేరింది. ఇందులో మద్యం అమ్మకాల ద్వారానే రూ.40,209 కోట్లు వచ్చాయి. వైన్స్ దుకాణాల దరఖాస్తు ఫీజుల రూపంలో రూ.2,869 కోట్లు, దుకాణ లైసెన్సుల ఫీజుల రూపంలో రూ.1,771 కోట్లు, బార్ల అనుమతులు, ఇతర మార్గాల ద్వారా రూ.549 కోట్లు ఖజానాకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి సుమారు ఏడు శాతం ఆదాయం పెరగడం గమనార్హం. ఈ సంఖ్యలు ప్రభుత్వ ఆదాయ వృద్ధిని సూచిస్తున్న ప్పటికీ, మరో కోణంలో చూస్తే రాష్ట్రంలో మద్యం వినియోగం ఎంత తీవ్ర స్థాయికి చేరిందో స్పష్టంగా అర్థమవుతోంది. ప్రభుత్వాలు మద్యం విక్రయాలను నియంత్రించాల్సిన పరిస్థితిలో ఉండగా, ఆదాయం కోసం వాటిని మరింత ప్రోత్సహిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే వస్తువులపై ఆధారపడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నడవడం ప్రమాదకర ధోరణిగా భావించాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత. కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే ఆ బాధ్యత నిర్లక్ష్యానికి గురవుతోందనే భావన కలుగు తోంది. మద్యానికి బానిసై అనేక పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కూలి పోతున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బంతా మద్యం దుకాణాలకే చేరి పోవడంతో కుటుంబాల్లో నిత్యకలహాలు, అప్పులు, గృహహింసలు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మద్యం వ్యసనం కేవలం వ్యక్తిని మాత్రమే కాదు, మొత్తం కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తోంది. తండ్రి మద్యానికి బానిసైతే పిల్లల చదువు దెబ్బతింటోంది. మహిళల భద్రత ప్రమాదంలో పడుతోంది. ఎన్నో కుటుంబాలు అప్పుల బారిన పడి వీధిన పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ మద్యం, నాటుసారా విక్రయాలు ఇంకా పూర్తిగా ఆగకపోవడం మరో పెద్ద ప్రమాదం. ఈ సామాజిక విపత్తును అరికట్టా ల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం "ఆదాయం ఎంత వచ్చింది?" అనే కోణంలోనే సమీక్షలు నిర్వహించడం విచారకరం. మద్యం వల్ల ఎన్ని కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి? ఎన్ని మంది ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు? ఎంతమంది యువత వ్యసనాల బారిన పడుతున్నారు? అనే అంశాలపై సమగ్ర చర్చలు జరగడం లేదు. మద్యం ఆదాయంపై ఆధారపడే ధోరణిని క్రమంగా తగ్గించాలి.

# నిజమైన పరాన్నజీవులెవరు



దేశ సర్వోన్నత న్యాయస్థానండ సామాన్యుడి ఆఖరి ఆశాదీపం. రాజ్యాంగ నిబంధనలకు, పౌర హక్కులకు రక్షణ కవచం. అటువంటి అత్యున్నత పీఠం నుండి వెలువడే ప్రతి మాట సమాజానికి ఒక దిక్సూచి కావాలి. కానీ, అదే న్యాయస్థానం వేదికగా సాక్షాత్తూ దేశ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నోటి నుంచి వచ్చిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ప్రజాస్వామ్యవాదుల గుండెల్లో మంటలు రేపాయి. దేశంలో నిరుద్యోగ యువత 'బొద్దింకల్లా' తయారయ్యారని, పనిపాట లేకుండా సోషల్ మీడియాలో తిరుగుతున్నారని, ఆర్టీఐ కార్యకర్తలుగా మారి 'వ్యవస్థలపై దాడి' చేస్తున్నారన్న విమర్శలు సంచలనంగా మారాయి. ఏదో వీధి మూల రాజకీయ నాయకుడో, బాధ్యతా రహితమైన శక్తులో అన్న మాటలైతే కొట్టిపారేయవచ్చు. కానీ, రాజ్యాంగ పరిరక్షకులే ఇలాంటి సామాజిక అసహనాన్ని ప్రదర్శిస్తే, ఇక సామాన్యుడి గొంతుకకు రక్షణ ఎక్కడ? ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటేడ వ్యవస్థ లోపాలను ప్రశ్నిస్తున్న యువత బొద్దింకలా? లేక ఆ ప్రశ్నలను తట్టుకోలేక ప్రజాస్వామ్య పునాదులను లోపల నుంచి తొలిచేస్తున్న చెదలు లాంటి అధికార యంత్రాంగమా? ఒక సీనియర్ అడ్వకేట్ హోదాకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. న్యాయస్థానాలు విమర్శలకు అతీతం కావు, అలాగని వారి వ్యాఖ్యల ప్రభావం సమాజంపై తక్కువగా ఉండదు. న్యాయమూర్తులు వాడే ప్రతి పదం రాజ్యాంగ విలువల తూకంతో, అత్యంత సంయమనంతో కూడి ఉండాలి. కానీ, ఈ ఉదంతంలో రాజ్యాంగ గంభీరత కంటే సామాజిక అసహనమే స్పష్టంగా గోచరించింది. (బొద్దింకల్లాంటి యువత ఉన్నారు ). ఈ రెండు వాక్యాలు కేవలం కోర్టు హాల్లో సాగిన వాదోపవాదాల ఆగ్రహావేశాలు కావు. ఇవి ఒక ప్రమాదకరమైన సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. దీని ప్రకారండ ప్రశ్నించే యువకుడు ఒక 'ప్రమాదం', సమాచారాన్ని ఆశించే ఆర్టీఐ కార్యకర్త ఒక 'పీడ', సోషల్ మీడియా ద్వారా పాలకులను నిలదీసే పౌరుడు 'వ్యవస్థకు విఘాతకుడు'. కానీ వాస్తవ చిత్రం దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది. ఈ దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు డిగ్రీలు, పీజీలు చేతపట్టుకుని ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో జీవితాలను కరిగిస్తూ, నోటిఫికేషన్ల కోసం చాతక పక్షుల్లా ఎదురుచూ స్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి, ప్రైవేటీకరణ కోరలు చాస్తోంది, కాంట్రాక్ట్-అవుట్‌సోర్సింగ్ విధానాలు యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెడుతున్నాయి.ఇలాంటి నైరాశ్య పూరిత వాతావరణంలో, తమ ఉనికిని చాటుకోవడానికి, సమాజంలో మార్పు కోసమో, లేదా కనీస హక్కుల రక్షణ కోసమో యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో భాగస్వాములవు తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వ్యవస్థలోని లొసుగులను ఎత్తిచూపుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తపరచడానికి లభించిన ఈ కనీస ప్రజాస్వామ్య మార్గాలను ఎంచుకోవడం నేరమెలా అవుతుంది? వారిని పనిపాట లేని 'బొద్దింకలు'గా ముద్రవేయడం ఏ రకమైన న్యాయం? సమాచార హక్కు చట్టం-2005 అనేది ఈ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వాల మూసిఉంచిన గదుల్లో సాగే అవినీతి భాగోతాలను బద్దలు కొట్టి, కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో జీవితాలను కరిగిస్తూ, నోటిఫికేషన్ల కోసం చాతక పక్షుల్లా ఎదురుచూ స్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి, ప్రైవేటీకరణ కోరలు చాస్తోంది, కాంట్రాక్ట్-అవుట్‌సోర్సింగ్ విధానాలు యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెడుతున్నాయి.ఇలాంటి నైరాశ్య పూరిత వాతావరణంలో, తమ ఉనికిని చాటుకోవడానికి, సమాజంలో మార్పు కోసమో, లేదా కనీస హక్కుల రక్షణ కోసమో యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో భాగస్వాములవు తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వ్యవస్థలోని లొసుగులను ఎత్తిచూపుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తపరచడానికి లభించిన ఈ కనీస ప్రజాస్వామ్య మార్గాలను ఎంచుకోవడం నేరమెలా అవుతుంది? వారిని పనిపాట లేని 'బొద్దింకలు'గా ముద్రవేయడం ఏ కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో జీవితాలను కరిగిస్తూ, నోటిఫికేషన్ల కోసం చాతక పక్షుల్లా ఎదురుచూ స్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి, ప్రైవేటీకరణ కోరలు చాస్తోంది, కాంట్రాక్ట్-అవుట్‌సోర్సింగ్ విధానాలు యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెడుతున్నాయి.ఇలాంటి నైరాశ్య పూరిత వాతావరణంలో, తమ ఉనికిని చాటుకోవడానికి, సమాజంలో మార్పు కోసమో, లేదా కనీస హక్కుల రక్షణ కోసమో యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో భాగస్వాములవు తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వ్యవస్థలోని లొసుగులను ఎత్తిచూపుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తపరచడానికి లభించిన ఈ కనీస ప్రజాస్వామ్య మార్గాలను ఎంచుకోవడం నేరమెలా అవుతుంది? వారిని పనిపాట లేని 'బొద్దింకలు'గా ముద్రవేయడం ఏ పారదర్శకతను తీసుకురావడానికి పౌరుడికి లభించిన బ్రహ్మాస్త్రం. గడిచిన రెండు దశాబ్దాలుగా ఎందరో ఆర్టీఐ కార్యకర్తలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పెద్ద పెద్ద కుంభకోణాలను బయటపెట్టారు. దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను ప్రశ్నిస్తున్న పౌరులను 'పరాన్నజీవులు'గా చిత్రీకరించడం అంటేడ అది కేవలం ఒక వ్యక్తిగత విమర్శ కాదు. ఈ దేశ పౌర చైతన్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అవమానించడమే. వ్యవస్థను ప్రశ్నించడం అనేది వ్యవస్థపై దాడి కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది. ప్రజలు ప్రశ్నించడం దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను మానేస్తే రాజ్యాంగం కేవలం ఒక కాగితపు గ్రంథంగా మిగిలిపోతుంది. పౌరులు నిలదీయకపోతే పాలనా వ్యవస్థలు నియంతృత్వాలుగా మారిపోతాయి.

# 'రాజీ'పడలేకే రాజీనామా-ఆకునూరి మురళి



తెలంగాణా విద్యా కమిషన్ చైర్మన్,మాజీ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి రెండు రోజుల కిందట రాజీనామా చేశారు. లేఖను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఇచ్చిన బాధ్యతను పూర్తిచేశానని చెబుతూ, అందుకే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన పదవి మరో మూడు నెలలు ఉంది. ఈ లోపే రాజీనామా చేయడం విద్యావేత్తల్లో చర్చకు దారితీసింది. రాజీనామా వెనుక లోతైన కారణాలు ఉన్నాయని భావిస్తోంది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా సంస్కరణలో భాగంగా ఆకునూరి మురళీ ఛైర్మన్‌గా మరికొందరి విద్యావేత్తలతో తెలంగాణా విద్యాకమిషన్ ఏర్పాటు చేసింది.యుద్ధ ప్రాతిపదికన విద్యాకమిషన్ పాఠశాలలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యా విషయాలు, పలువురు విద్యారంగం ప్రముఖులతో చర్చించింది. ఇతరదేశాల విద్యా వ్యవస్థలను పరిశీలన చేసి తనదైన శైలిలో ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితిని వివరిస్తూ గత ఏడాది బడ్జెట్‌కు ముందే 355పేజీల కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి తయారు చేసింది. ముఖ్యమంత్రి అందుబాటులో లేకపోవడంతో బడ్జెట్‌కు కొద్దిరోజుల ముందు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టివిక్రమార్కకు నివేదిక అందజేసింది. ప్రభుత్వపాఠశాల నమోదు క్షీణత, సంస్కరణ రూపాన్ని ఛైర్మన్ ఆ నివేదికలో ఆవిష్కరణ చేశారు. తెలంగాణా పౌండేషన్, పబ్లిక్ స్కూల్స్ రెండురకాల పాఠశాలల ఏర్పాటును ప్రతిపాదించారు. మండలానికి 50కోట్ల రూపాయల చొప్పున ఏడాదికి వంద మండలాలకు ఐదువేల కోట్ల బడ్జెట్‌తో ఆరు విద్యా సంవత్సరాల్లో రూ.31,500కోట్లతో తెలంగాణా పాఠశాల విద్యా సంస్కరణ పూర్తి అవుతుందనే సిఫార్సుతో నివేదిక అందించారు.అయితే గతేడాది బడ్జెట్ కు ముందే ఆయన సంస్కరణ సిఫార్సులు చేసినప్పటికీ తెలంగాణా పబ్లిక్ స్కూల్స్‌కు బడ్జెట్‌లో ఒక్కపైసా కేటాయించలేదు. సరికదా! రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల అనబడే ఓ మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా అమలు జరిపాలని ప్రభుత్వం కోరింది. గత సంవత్సరం ఆకునూరి మురళీ బృందం ఆ పని విజయవంతంగా పూర్తిచేసింది.అయితే అదే ఏడాది తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ను పక్కనపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మానసపుత్రిక అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు 58కి శంకుస్థాపన చేశారు. గతేడాది ఆ యంగ్ ఇండియా స్కూల్కు రూ. 15,500కోట్లు ఖర్చు చేసినట్లు కూడా ఆయన ప్రకటించారు. అయినా ఇంతవరకు ఎక్కడా ఒక్క పాఠశాల ప్రారంభం చేసిన జాడలేదు. ఇదిలా ఉండగానే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కె.కేశవరావును విద్యాహక్కు చట్టం, నూతన విద్యావిధానం అమలు చైర్మెన్ గా మరికొందరు విద్యాశాఖ అధికారులతో ప్రస్తుతమున్న కమిటీకి ప్రత్యామ్నాయంగా నియమించారు. ఒకవైపు ఆకునూరి మురళీ కమిటీ ఉండగానే, విద్యావ్యవస్థ ప్రక్షాళన పేరుతో కేశవరావు నేతృత్వంలో మరో కమిటీ వేయడంతో విద్యాశాఖ లో జోడు గుర్రాల స్వారీకి తెలంగాణా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లయింది. అధికారుల్లో కూడా కొంత అయోమయం చోటుచేసుకుంది. దీనితో తెలంగాణ విద్యాశాఖ ఎవరి సిఫార్సులు స్వీకరించాలనే అనుమానంలో పడింది. అప్పటికే అంతర్గతంగా ఆకునూరి మురళీ కొంత సంఘర్షణ పడుతున్నప్పటికీ రాష్ట్ర విద్యా ప్రయోజనం రిత్యా సర్దుకొని పోయినట్లు తెలిసింది. ఇక ఈఏడాది విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే "తెలంగాణా విద్యా ప్రణాళిక" రూపొందించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మురళీ నివేదిక అందజేశారు. ఆ నివేదికలో గత ఏడాది నివేదిక కంటే కొంత కుదించి మండలా నికి రెండు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ చొప్పున వంద శాసనసభా నియోజక వర్గాలు, ఎంపిక చేసి రెండు వందల మండలాల్లో ఏడాదికి 400 తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, 2029-30నాటికి 37,100కోట్లతో ప్రణాళిక పూర్తి చేయాలని విద్యా ప్రణాళికలో పొందుపరిచారు. ఈ నివేదిక అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టారు.ఈమేరకు తెలంగాణా విద్యా ప్రణాళిక ఈ ఏడాది వంద మండలాలకే పరిమితం చేస్తూ ప్రకటించారు. కానీ విద్యా బడ్జెట్ లో మాత్రం ఒక్కపైసా ఇందుకోసం కేటాయించలేదు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నా తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ గురించి ఇటీవల జరిగిన విద్యా వారోత్సవాలు సభలో ముఖ్యమంత్రి కనీసంగా ప్రస్తావించలేదు.పదేపదే మరో సలహాదారు కె.కేశవరావుకు ప్రాధాన్యత ఇస్తూ మాట్లాడుతూ వచ్చారు. అంతేకాదు, ఆయన నిర్మోహమాటంగా చేసిన సూచనలు, ఉపాధ్యాయుల వేతనాలు కోత విధించమన్నారనే తప్పుడు ప్రచారం కూడా కొందరు ఆయనపై చేశారు. మురళీ చేసిన విద్యా సిఫార్సులు స్థూలంగా చెప్పాలంటే ప్రయివేటు విద్యా వ్యవస్థ నియంత్రణ, ప్రభుత్వ విద్యావ్యవస్థ సంస్కరణ ప్రధానాంశంగా ఉంది. ఇది కార్పొరేట్ యాజమాన్యానికి మింగుడు పడలేదు? ఇది అమలు కావద్దని ముఖ్యమంత్రిపై ఒత్తిడి వచ్చిందా? అనే అనుమానం కూడా వస్తోంది. ఈ నేపథ్యంలో తన సిఫార్సులను ఆచరణాత్మక రూపం తీసుకొని రాకపోవడం పట్ల మురళీ కాస్తా కినుక వహించినట్లు తెలుస్తోంది? ముక్కుసూటి మనస్తత్వం, తనదైన వ్యక్తిత్వం కలిగిన ఆకునూరి మురళి రాజీ స్వభావం ఉన్న వ్యక్తి కాదు. గతంలో ఏపీ లో సలహాదారుగా పనిచేసి ఎన్నో విద్యామార్పులకు శ్రీకారం చుట్టారు.ఆంగ్లమాద్యమం పట్ల ఆయన ఆసక్తి చూపారు. తెలంగాణా స్వంత రాష్ట్రానికి సేవచేయాలని ఏపీ విద్యా సలహాదారునిగా వైదొలగి తెలంగాణా విద్యా కమిషన్ బాద్యతలు చేపట్టారు. పైగా విద్యా రంగం పట్ల అనుభవం,ఆచరణ, అంకిత భావం కలిగిన ఆయన రాజీనామా వెనుక అసలు కారణాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఆయన రాజీనామా తెలంగాణా విద్యావ్యవస్థకు నష్టదాయకమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ -భారత భవిష్యత్తు



మిత్రులారాడ హైదరాబాద్‌కు రావడం అంటే నాకు ఎప్పుడూ సంతోషమే. భారతీయ భావనను హైదరాబాద్ నగరం అర్థం చేసుకున్నంత సమగ్రంగా మరో నగరం అర్థం చేసుకోలేదనుకుంటాను. హైదరాబాద్ నగరం ఎన్నడూ సంకుచితమైన అడ్డుగోడలు కట్టుకోలేదు. ఉత్తర భారత దేశానికి, దక్షిణ భారతదేశానికి, ఉర్దూకి, తెలుగుకి, బిర్యానీకి, సాంకేతిక పరిజ్ఞానానికి ఆలవాలమైన హైదరాబాద్ నగరం మరోవైపు పాతకాలపు రాజసానికి, ఆధునిక విశ్వపు ఆశాజ్యోతులకు ప్రతినిధ్యం వహిస్తోంది. భారత కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకరు, ప్రతిభావంతమైన పార్లమెంటరీ నాయకుడు, సమగ్ర భారతీయుల హక్కులు, ఆకాంక్షల కోసం నిలదీసిన ప్రతిభాశాలి కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య నలభై ఒకటో స్మారక ఉపన్యాసం వెలువరించే అవకాశం దక్కడం నాకు విశిష్టమైన గౌరవంగా భావిస్తున్నాను. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు మాత్రమే కాదని సుందరయ్య ప్రగాఢ అభిప్రాయం. ప్రజాస్వామ్యం అంటే ఉన్న వ్యవస్థలు నిస్సహాయులకు ఆసరాగా ఉన్నాయా? లేవా? అన్నదే సుందరయ్య ఎంచుకున్న ప్రమాణం. ఆయన భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, సామాజిక సమానత్వం కోసం, వ్యవస్థ చేత విస్మరించ బడిన వారి ఆత్మగౌరవం కోసం పోరాడారు. నేడు దేశం ముందున్న ప్రశ్న మీ ముందుంచుతున్నాను. సామాజిక స్వభావపు నిష్పక్షపాతాన్ని, ప్రజాతంత్ర యుతమైన సమాన త్వాన్ని సాధించడానికి భారతదేశం ఏమి చేస్తుంది అన్నదే ఆ ప్రశ్న. ఈ ప్రశ్న వేసుకుని దీనికి సమాధానం కోసం సుందరయ్య గారు ఎంతో నిబద్ధతతో ప్రయత్నం చేసేవారు. ఆయననుసరించిన సాంప్రదాయానికి, అవగాహనకు కొనసా గింపుగా ఈ స్మారక ఉపన్యాసం ఉంటుందని విశ్వసిస్తున్నాను. భారతదేశపు సమాఖ్య స్వభావాన్ని ప్రభావితం చేయనున్న నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ గురించి చర్చించడానికి హైదరాబాద్ సరైన వేదిక అనుకుంటున్నాను. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అనగానే సభకు వచ్చిన వారిలో సగం మంది లేచి వెళ్లేవారు. అదేదో రాజ్యాంగ నిపుణులైన న్యాయవాదులు, పదవీ విరమణ చేసిన అధికారులూ, నాలాంటి ఎన్నికల సంఘం ప్రతినిధులకు మాత్రమే సంబంధించిన విషయంగా భావించ బడుతూ ఉండేది. ఉన్నట్టుండి ఇది రాజకీయ విస్ఫోటనంగా మారింది. చట్టసభల్లోనూ, టెలివిజన్ స్టూడియోల లోనూ, మేధో సెమినార్లలోనూ ప్రధానమైన చర్చనీయాంశంగా తయారైంది. అనధికారికంగా దక్షిణ భారతదేశంలో సాధారణ రాజకీయ పరిభాషలో భాగమైంది. ఎందువలన? ఎందుకంటే అనేక దక్షిణాది రాష్ట్రాలు తాము సాధించిన విజయాలే తమకు శాపంగా మారబోతున్నాయని ఆందోళన చెందుతున్నాయి. విద్య, వైద్యం, జనాభా నియంత్రణ వంటి మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేసే అనేక అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించిన ఈ రాష్ట్రాలు కేవలం తాము జాతీయ లక్ష్యాలనుడసాధించినందుకు, ప్రయోజనాలను నెరవేర్చినం దుకు నేడు పార్లమెంటులో తగినంత ప్రాతినిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నామని ఆందోళన చెందుతున్నారు. ఇది దేశం మొత్తంగా చర్చించాల్సిన అత్యంత ప్రాధాన్యత కలిగిన వైరుధ్యం.అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు కూడా మరో మౌలికమైన ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి.రాష్ట్రాలు తాము సాధించిన విజయాలే తమకు శాపంగా మారబోతున్నాయని ఆందోళన చెందుతున్నాయి. విద్య, వైద్యం, జనాభా నియంత్రణ వంటి మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేసే అనేక అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించిన ఈ రాష్ట్రాలు కేవలం తాము జాతీయ లక్ష్యాలనుడసాధించినందుకు, ప్రయోజనాలను నెరవేర్చినం దుకు నేడు పార్లమెంటులో తగినంత ప్రాతినిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నామని ఆందోళన చెందుతున్నారు. ఇది దేశం మొత్తంగా చర్చించాల్సిన అత్యంత ప్రాధాన్యత కలిగిన వైరుధ్యం.అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు కూడా మరో మౌలికమైన ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి. ఎప్పుడో సేకరించిన జనాభా లెక్కలపై ఆధారపడి భారతదేశంలో ప్రాతినిధ్యాన్ని నిర్ణయించడం ఇంకా ఎంతకాలం కొనసాగు తుంది అన్నది ఆ ప్రశ్న. నేటి భారతదేశపు జనాభా 150 కోట్లు. 54 కోట్ల 80 లక్షల మంది జనాభా ఉన్నప్పుడు నిర్ణయించిన ఎప్పుడో సేకరించిన జనాభా లెక్కలపై ఆధారపడి భారతదేశంలో ప్రాతినిధ్యాన్ని నిర్ణయించడం ఇంకా ఎంతకాలం కొనసాగు తుంది అన్నది ఆ ప్రశ్న. నేటి భారతదేశపు జనాభా 150 కోట్లు. 54 కోట్ల 80 లక్షల మంది జనాభా ఉన్నప్పుడు నిర్ణయించిన ప్రాతినిధ్య వ్యవస్థనే నేటికీ కొనసాగించాలా అన్నది ఈ ప్రశ్న యొక్క సారాంశం. ఈ రెండు ప్రశ్నలకు ప్రజాతంత్రయుతమైన స్వభావం ఉంది. అందువల్లనే ఈ పునర్వ్యవస్థీకరణ కేవలం సాంకేతిక పరమైన కసరత్తుగా మిగిలిపోలేదు. భవిష్యత్ భారతంలో సమ ప్రాతినిధ్యం గురించిన సమస్య ఇది. ఇదేదో ఉత్తరదక్షిణ భారత దేశాల మధ్య ఉన్న వివాదంగా, ఘర్షణగా చూడకూడదు. ఈ సమస్యపై చర్చను ఆ రకంగా కుదించడం ప్రమాదకరమైనది. నిష్ఫలమైనది కూడా. విశాలమైన సమాఖ్య రాజ్యం ఏదైనా రాజకీయ ప్రాతినిధ్యం, జనాభా ప్రాతినిధ్యం మధ్య సమన్వయం ఎలా సాధించాలి అనే సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. దాదాపు యాభైఏళ్ల పాటు భారతదేశం ఈ సమస్యను ఎదుర్కొంటూ వచ్చింది. ఇప్పటివరకు విజయప్రదంగా ఈ సమన్వయ ప్రాథమిక సమస్యను అధిగమిస్తూ వచ్చింది. గిడస బారిన చిత్రపటం భారత పార్లమెంట్ చిత్రపటం నేటికీ 1971 నాటి జనగణన ఆధారంగానే కొనసాగుతోందన్న విషయాన్ని చాలామంది విస్మరిస్తారు. 1976 నుండి వివిధ రాష్ట్రాల్లో పార్లమెంటరీ ప్రాతినిధ్యం స్థిరంగా ఉంది. ఏదో దురదృష్టవశాత్తూ జరిగినది కాదు. ఇది చైతన్యపూర్వకంగా తీసుకున్న రాజకీయ నైతిక నిర్ణయం. ప్రాతినిధ్యాన్ని జనసంఖ్యతో ముడిపెడితే జనాభా నియంత్రణ లక్ష్యాలను పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగాఅందువలన నియోజకవర్గాల పునర్వ్యవస్థీక రణను 2001 సంవత్సరం వరకు నిలిపివేయాలని పార్లమెంట్ నిర్ణయించింది. తరువాత 84వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ నిలుపుదలను 2026 సంవత్సరం తరువాత జరిగే మొదటి జనగణన వరకు కొనసాగించాలని నిర్ణయించింది.

# బొద్దింకల గర్జన -'కాక్రోచ్ జనతా పార్టీ' కథ



ప్రపంచ రాజకీయాల్లో ఇప్పుడు ఒక కొత్త దశ ప్రారంభమైంది. పాతకాలం లాగా పార్టీ కార్యాలయాల ముందు క్యూలు కట్టి సభ్యత్వాలు తీసుకునే యువత కంటే, సోషల్ మీడియా మీమ్స్, సెటైర్లు, వైరల్ వీడియోలు, డిజిటల్ ప్రచారాల ద్వారా తమ అసంతృప్తిని వ్యక్తం చేసే తరం ముందుకు వస్తోంది. భారతదేశంలో "కాక్రోచ్ జనతా పార్టీ" వంటి వ్యంగ్య రాజకీయ ధోరణులు ఎలా వెలుగులోకి వచ్చాయో చూస్తే, దానికి సమాంతరంగా నేపాల్‌లో జరిగిన జెన్‌జీ యువజన ఉద్యమాలు గుర్తుకొస్తాయి. అక్కడ యువత అవినీతి, నిరుద్యోగం, పాత రాజకీయ కుటుంబాల ఆధిపత్యంపై తిరుగుబాటు చేస్తే., ఇక్కడ యువత సోషల్ మీడియా వ్యంగ్యాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంటోంది.నేపాల్‌లో గత కొన్నేళ్లుగా యువత సంప్రదాయ పార్టీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాజ్యాంగ మార్పుల తర్వాత కూడా ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు రాకపోవడం, ఉద్యోగ అవకాశాల కొరత, భారీ ఎత్తున విదేశీ వలసలు ,ఇవన్నీ యువతలో తీవ్ర అసహనాన్ని పెంచాయి. కాఠ్మాండూ కేంద్రంగా పెరిగిన డిజిటల్ యాక్టివిజం, టిక్‌టాక్, ఫెసుబుక్ లైవ్, యూ ట్యూబ్ వంటి వేదికలు రాజకీయ చర్చలకు కేంద్రాలయ్యాయి. పాత పార్టీలు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదనే భావన బలపడింది. దీంతో యువత సంప్ర దాయ రాజకీయ భాషను తిరస్కరించి, వ్యంగ్యం, మీమ్స్, వీధి నిరసనలు, డిజిటల్ ప్రచారాలను ప్రధాన ఆయుధాలుగా ఉపయోగించడం ప్రారంభించింది. భారతదేశంలోనూ పరిస్థితి అంత భిన్నంగా లేదు. విద్య ప్రైవేటీకరణ, నిరుద్యోగం, పరీక్షా పత్రాల లీకులు, కార్పొరేట్ ఆధిపత్యం, మీడియా కార్పొరేటీ కరణ ,ఇవన్నీ యువతలో తీవ్ర అసంతృప్తిని పెంచుతున్నాయి. అయితే ఆ అసం తృప్తి నేరుగా రాజకీయ పార్టీల రూపంలో కాకుండా, ముందుగా డిజిటల్ వ్యంగ్య రూపంలో బయటపడుతోంది. "కాక్రోచ్ జనతా పార్టీ" వంటి పేర్లు కేవలం నవ్వు కోసం పుట్టినవి కావు. అవి పాలక వ్యవస్థల వైఫల్యాలపై యువత వేసిన రాజకీయ ఆరోపణలు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు అంటారు. కానీ, అధికార కుర్చీలపై కూర్చున్నవారి భాష చూస్తే మాత్రం ప్రజలు యజమానులు కాదు,పాలకుల దృష్టిలో కేవలం "సహించాల్సిన భారాలు" అన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది. నిరుద్యోగం, విద్యా సంక్షోభం, పరీక్షల అవినీతి, కార్పొరేట్ దోపిడీ, సామాజిక "కాక్రోచ్ జనతా పార్టీ" వంటి పేర్లు కేవలం నవ్వు కోసం పుట్టినవి కావు. అవి పాలక వ్యవస్థల వైఫల్యాలపై యువత వేసిన రాజకీయ ఆరోపణలు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు అసమానతలతో అల్లాడుతున్న యువత ప్రశ్నిస్తే ,సమాధానాలు చెప్పాల్సిన వ్యవస్థలు వారినే "బొద్దింకలు", "పారసైట్లు" అంటూ అవమానించే స్థాయికి దిగజారడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలే.అత్యున్నత న్యాయస్థాన పీఠం నుంచే ఇటువంటి వ్యాఖ్యలు రావడం యాదృచ్ఛికం కాదు. ఇది ఈ దేశ పాలక వర్గాల మానసిక స్థితికి ప్రతిబింబం. ప్రశ్నించే యువతను దేశ భవిష్యత్తుగా కాకుండా, ఇబ్బందికరమైన "కీటకాలు"గా చూసే అహంకారం పెరుగుతూనే ఉంది. ఆర్టీఐ కార్యకర్తలు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, హక్కుల కోసం పోరాడేవారిని వ్యవస్థకు శత్రువుల్లా చిత్రీకరించడం ఇప్పుడు కొత్తేమీ కాదు. కానీ, ఈసారి యువత కూడా మౌనంగా ఉండలేదు. డిజిటల్ యుగానికి తగ్గట్టు అదే వ్యంగ్యాన్ని ఆయుధంగా మార్చుకుంది. "అవును..,మేమే బొద్దింకలం. మీ అవినీతి, మీ అహంకారం, మీ కుళ్లిన రాజకీయాల మధ్య కూడా బతికి పోరాడగల జాతి మాది" అంటూ సోషల్ మీడియాలో యువత తిరుగుబాటు మొదలుపెట్టింది. అణుబాంబు పడ్డా బతికే జీవిగా బొద్దింకకు ఉన్న గుర్తింపునే ప్రతిఘటన చిహ్నంగా మలచుకోవడం వెనుక ఒక లోతైన రాజకీయ సందేశం ఉంది. వ్యవస్థ ఎంత అణచివేసినా యువత పూర్తిగా మౌనమవదనే హెచ్చరిక అది. ఇదే సమయంలో మహారాష్ట్రలోని శంభాజీనగర్‌కు చెందిన యువకుడు అభిజీత్ దీప్కే సోషల్ మీడియాలో వ్యంగ్యంగా విసిరిన "కాక్రోచ్ జనతా పార్టీ" ఆలోచన ఒక్కసారిగా దేశవ్యాప్తంగా వైరల్ కావడం గమనార్హం. సాధారణంగా సోషల్ మీడియాలో ట్రెండ్లు వచ్చి పోతుంటాయి. కానీ, ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. కేవలం సరదా వ్యంగ్యంగా మొదలైన ఈ ప్రయోగం వేలాది మంది యువత ఆవేదనకు వేదికగా మారింది.కొద్ది గంటల్లోనే వేలాది మంది సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడం, వెబ్‌సైట్ సర్వర్లు క్రాష్ కావడం, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో భారీ స్పందన రావడం., చిహ్నంగా మలచుకోవడం వెనుక ఒక లోతైన రాజకీయ సందేశం ఉంది. వ్యవస్థ ఎంత అణచివేసినా యువత పూర్తిగా మౌనమవదనే హెచ్చరిక అది. ఇదే సమయంలో మహారాష్ట్రలోని శంభాజీనగర్‌కు చెందిన యువకుడు అభిజీత్ దీప్కే సోషల్ మీడియాలో వ్యంగ్యంగా విసిరిన "కాక్రోచ్ జనతా పార్టీ" ఆలోచన ఒక్కసారిగా దేశవ్యాప్తంగా వైరల్ కావడం గమనార్హం. సాధారణంగా సోషల్ మీడియాలో ట్రెండ్లు వచ్చి పోతుంటాయి. కానీ, ఇవన్నీ కేవలం "మీమ్ కల్చర్"గా తీసిపారేయలేని పరిణామాలు. ప్రధాన రాజకీయ పార్టీలపై యువతలో పెరిగిపోతున్న అసహనం, నిస్పృహ, విసుగు ఈ స్పందన వెనుక కనిపిస్తున్న అసలు కారణాలు.

# 'ఉపాధి హామీ'ని దెబ్బతీశారు





స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో ప్రజలపై ఎక్కువ ప్రభావం కలిగించిన చట్టంగా 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని' గురించి చెప్పవచ్చు. కేవలం పేదలకు కొంత నిధిని కేటాయించడమో, గతంలో నడిచిన 'పనికి ఆహారం' వంటి మరొక పథకమో కాదిది. ఎన్ని పరిమితు లున్నప్పటికీ, ఈ చట్టం 'ఉపాధి హక్కు' ను గుర్తించింది. కోరిన ప్రతీ ఒక్కరికీ కనీసం వంద రోజులకు తగ్గకుండా పని కల్పించా ల్సిందేనని ఈ చట్టం నిర్దేశించింది. ఆ విధంగా ఈ చట్టం ప్రపంచంలోనే అతి పెద్ద ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. చాలా ఇబ్బందుల్లో ఉండే పలు గ్రామీణ పేద కుటుంబాలకు గణనీయంగా ఊరట కల్పించింది. ఉపాధి హక్కును రాజ్యాంగ హక్కుగా గుర్తించనప్పటికీ, ఆ హక్కును దాదాపు రాజ్యాంగబద్ధం చేసినంత పనిచేసింది. పార్లమెంటు లోపలే కాకుండా, వెలుపల కూడా ఈ చట్టం రూపకల్పన మీద చర్చ జరిగింది. పార్లమెంటు సభ్యులతోబాటు విద్యావేత్తలు, ఆర్థికవేత్తలు, ప్రజా మేధావులు, కార్మికవర్గ ప్రతినిధులు, పౌర సంస్థలు ఆ చర్చల్లో భాగస్వాములయ్యారు. ఆ తర్వాతనే ఆ చట్టం ఆమోదించ బడింది. అది కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఆ విధంగా ఈ చట్టం గ్రామీణ పేదలకు ఒక రాజ్యాంగబద్ధమైన హామీని ఇచ్చినట్టైంది. అప్పటి ప్రభుత్వ భాగస్వాముల్లో ఈ చట్టాన్ని వ్యతిరేకించినవారూ లేకపోలేదు. కాని యుపిఎ ప్రభుత్వాన్ని వెలుపల నుండి బలపరిచిన వామపక్ష పార్టీల ఒత్తిడి ఫలితంగా ఈ చట్టాన్ని తీసుకురాక తప్పలేదు. మొత్తానికి అన్ని పార్టీలూ, బీజేపీతో సహా, ఈ చట్టాన్ని అంగీకరించక తప్పలేదుఆ చట్టం ద్వారా ఉనికిలోకి వచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకే గాక, పట్టణ పేదలకూ జీవనాధారమైంది. కరోనా మహమ్మారి కాలంలో పెద్ద సంఖ్యలో తమ తమ గ్రామాలకు మరలిపోయిన లక్షలాది కూలీలకు ఈ పథకమే జీవనాధారమైంది. చాలా పరిమిత స్థాయిలోనైనప్పటికీ, ఈ చట్టం సమాజంలోని వర్గ శక్తుల బల పొందికను మార్చింది. ఈ చట్టం ఫలితంగా కూలి రేట్లు పెరిగే ప్రమాదం ఉందని గ్రామీణ ధనిక రైతాంగం ఆందోళనకు గురవడమే కాదు, ఆ గ్రామీణ పేద శ్రామికులు తమ "అదుపు" తప్పిపోతారని, తమ చేయి దాటి పోతారని కలవరపడ్డారు. అందుకే ఆ వర్గాలు ఈ ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకించారు. వారి వర్గ వ్యతిరేకత అంతా అప్పుడే కొత్తగా అధికారంలోకి వచ్చిన బీజేపీ చుట్టూ సమీకృతమైంది. "అభివృద్ధి" కోసం వెచ్చించవలసిన నిధులను ఇలా ఉపాధి పథకాల కోసం వృధా చేయడం వలన దేశాభివృద్ధి దెబ్బ తింటుందన్న తప్పుడు వాదన ముసుగులో బీజేపీ ఈ పథకానికి వ్యతిరేకంగా వాదించడం మొదలుబెట్టింది. దానికి అదనంగా ఈ పథకం అమలులో అవినీతి పెరిగిపోతోందన్న వాదనను జోడించింది. ఫాసిస్టు స్వభావం కలిగిన బీజేపీ వంటి శక్తులు ప్రజలకు ఎటువంటి 'హక్కులూ' ఉండరాదని, వారికి కేవలం 'బాధ్యతలు' మాత్రమే ఉండాలని వాదిస్తాయి.ఫలితంగా మహాత్మాగాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త పథకం వచ్చింది. ఈ కొత్త చట్టాన్ని ఆమోదింపజేసుకోడానికి బీజేపీ తన 'చేతివాటాన్నంతటినీ' ప్రదర్శించింది. కొత్త చట్టాన్ని చాలా హడావుడిగా ప్రవేశపెట్టింది. పార్ల మెంటులో దాదాపు ఎటువంటి చర్చా జరగనేలేదు. వెంటవెంటనే మూజు వాణి ఓటుతో ఆమోదింపజేసుకుంది. ఈ కొత్త చట్టం జూలై 1వ తేదీ నుండి అమలు కానుంది. ఈ కొత్త చట్టం పాత పథకంలోని అనేక అంశాలలో ప్రతికూల మార్పులను ప్రవేశ పెట్టింది. ఇంతవరకూ కేంద్రం తొంభైశాతం ఖర్చును భరిస్తూ వుంటే రాష్ట్రాలు పది శాతం ఖర్చును భరించేవి. ఇప్పుడు కేంద్రం వాటా కాస్తా అరవైకి తగ్గి రాష్ట్రాల వాటా నలభైకి పెరిగింది. ఈ మార్పును కేంద్రం ఏక పక్షంగా, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదిం చకుండా తీసుకు వచ్చింది. ప్రస్తుత నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇప్పటికే ఆర్థిక వనరులు కుదించుకు పోయి ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది తలకుమించిన భారంగా మారబో తోంది. పాత అమ్మకం పన్ను విధానం స్థానంలో జిఎస్‌టిని తీసుకువచ్చినందు వలన ఇబ్బందులు పడుతున్న రాష్ట్రాలకు ఈ మార్పు మరింత ఇబ్బందిని కలగజేయక మానదు.పాత చట్టం ఉపాధి కోరుకున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కలుగజేయాల్సిందేనని నిర్దేశించింది. తద్వారా ఉపాధిని ఒక హక్కుగా పేదలకు కల్పించింది. ఇప్పుడు ప్రభుత్వం ఎక్కడెక్కడ ఈ పథకాన్ని అమలు చేయాలో ప్రకటిస్తుంది. అక్కడ మాత్రమే ఉపాధి కల్పించబ డుతుంది (అటువంటి ప్రాంతాల్లో కల్పించవలసిన పనిదినాల సంఖ్యను 100 నుంచి 125 కి పెంచినట్టు ప్రకటించారు). అయితే ఈ కొత్త పథకానికి ఎటువంటి పరిమితులనూ విధించలేదని ప్రభుత్వ అధికార ప్రతినిధులు మాట్లాడుతున్నారు. అయితే, కొత్త చట్టంలో ఏముంది, ఏమి లేదు అన్నది ఇప్పుడు అప్రస్తుతం. ఎందుకంటే పాత చట్టాన్ని కూడా ఆచరణలో నీరుగారుస్తూ వచ్చింది మోదీ ప్రభుత్వం. ఆ వివరాలను లిబ్‌టెక్ ఇండియా అనే సంస్థ తన అధ్యయనంలో తెలిపింది.2024-25తో పోల్చితే 2025-26లో ఉపాధి హామీ పనులు పొందిన గృహాల సంఖ్య 8.2 శాతం తగ్గిపోయింది. పనులు పొందిన శ్రామికుల సంఖ్య 9.1 శాతం తగ్గిపోయింది.

# సీఈసీపై కేంద్రపెత్తనం -సుప్రీం అభ్యంతరం



సర్ తొలగింపులు, ఈవీఎంలు, ఓట్ల లెక్కల్లో తికమకలూ ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశాయని బీజేపీయేతర పార్టీలే గాక స్వతంత్ర పరిశీలకులు, మాజీ ఎన్నికల కమిషన్ అధికారులు కూడా అంగీకరిస్తున్న పరిస్థితి. ఇటీవలే ముగిసిన అయిదు రాష్ట్రాల ఎన్నికలతో ఇది పరాకాష్టకు చేరింది. మిగిలిన వారంతా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటే బీజేపీ ఎన్నికల సంఘంతో పొత్తు పెట్టుకుందని ఒక సరదా రాజకీయ వ్యాఖ్య మీడియాలో కనిపించింది. ఇక పార్లమెంటులో నైతే ప్రధాన ఎన్నికల కమిషనర్ అభిశంసన తీర్మానమే ప్రతిపాదించబడింది. ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళన పేరుతో సర్‌పై జరిగిన చర్చలోనూ ఎన్నికల కమిషన్ పాత్ర పదే పదే విమర్శకు గురైంది. తాజా ఎన్నికలలో సర్ తొలగింపుల వల్లనే ఓడిపోయామం టున్నవారి పిటిషన్లను విచారించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూత్రప్రాయంగా అంగీకరించారు కూడా. 2024 నుంచి ఇప్పటి వరకూ గత మూడేళ్లలో ఈ అంశం కోర్టు ఎదుట అనేక రూపాల్లో వస్తూనే వుంది. సరిగ్గా ఇలాంటి తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)తో పాటు కమిషనర్ల నియామక ప్రక్రియ కూడా అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండడం ఆసక్తికరమే గాక అనివార్య పరిణామం కూడా.దానిపై ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మరింత కనువిప్పుగా వున్నాయి. ఎట్టి పరిస్తితులలోనూ ఎన్నికల వ్యవస్థ(సంఘం)పాలక పక్షానికి లోబడివుండే పరిస్థితి మంచిది కాదని జస్టిస్ దీపాంకర్ దత్తా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వివిధ కమిటీల సిఫార్సులు రాజ్యాంగంలో 324(2) అధికరణం సీఈసీని, ఈసీల నియామకాన్ని నిర్దేశిస్తున్నది. ప్రధాని సిఫార్సుపై రాష్ట్రపతి వారిని నియమిస్తారని ఈ అధికరణం చెబుతుంది. అయితే రాజ్యాంగం మౌలికంగానైతే పార్లమెంటు ఈ నియామకాలు జరపాలని నిర్దేశించింది, ఆచరణలో అది మంత్రివర్గ నిర్ణయంగా మారింది. ఎన్నికల కమిషనర్లపై ఒత్తిడి చేస్తున్నారనే కారణంగా వివిధ కమిటీలు కమిషన్ల రకరకాల మెరుగుదలకు సిపార్సులు చేశాయి. 1972లో పశ్చిమబెంగాల్‌లో సీపీఐ(ఎం)ను అడ్డుకోవడం కోసం అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం కేంద్ర బలగాలను దింపి ఎన్నికలను బూటకంగా మార్చివేసిన తర్వాత ఈ విషయంలో మరింత విమర్శ పెరిగింది. 1975లో జయప్రకాశ్ నారాయణ్ నియమించిన అనధికార తార్కుండే కమిటీ సీఈసీ నియామకంపై కొన్ని కీలక సిఫార్సులు చేసింది. 1990లో విపి సింగ్ ప్రభుత్వం హయాంలో నియమించబడిన గోస్వామి కమిటీ కూడా ముగ్గురితో ఎంపిక కమిటీ వుండాలనే చెప్పింది. సాహసోపేతంగా వ్యవహరించి అనేక మార్పులకు కారణమైనాడని అదేపనిగా ప్రశంసలు అందుకునే మాజీ సిఇసి టిఎన్ శేషన్ ఏకపక్ష దోరణులను నివారించడం కోసం మొదటిసారిగా 1991లోనే మరో ఇద్దరు కమిషనర్లను జోడించడం జరిగింది. వారి నియామకాన్ని కూడా శేషన్ గుర్తించడానికి నిరాకరిస్తే సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని సరిదిద్దాల్సి వచ్చింది. ప్రక్రియకు సంబంధించి నిర్దిష్టమైన నిర్దేశం లేదు.

# కార్పొరేట్ వలలో విద్య



విద్య అనేది మనిషిని విజ్ఞానవంతుడిగా మార్చాలి.. కానీ నేడు అది విద్యార్థులను 'మార్కుల యంత్రాలు'గా, తల్లిదండ్రులను 'అప్పుల కుప్పలు'గా మారుస్తోంది. పవిత్రమైన బడిని వ్యాపార గల్లా పెట్టెగా మార్చిన కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లో విద్యా వ్యవస్థ చిక్కి విలవిలలాడుతోంది. సరస్వతీ నిలయాలుగా వెలవాల్సిన విద్యాసంస్థలు నేడు 'లాభాల ఫ్యాక్టరీలు'గా రూపాంతరం చెంది, అక్షరాలను అంగడి సరుకుగా విక్రయిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల అడ్డూఅదుపు లేని దోపిడీ పర్వం మొదలవుతోంది. అడ్మిషన్లు, డొనేషన్లు, రీ-అడ్మిషన్ల పేరుతో లక్షలాది రూపాయలను పిండుకుంటూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. చదువుకునే రోజులు పోయి.. చదువును కొనుక్కునే రోజులు వచ్చాయి. పాఠశాలలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర సామగ్రిని తమ వద్దే కొనాలని నిర్బంధిస్తూ విద్యా విలువలను తుంగలో తొక్కుతున్నాయి. విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం దక్కాల్సిన ఇరవై ఐదు శాతం ఉచిత సీట్లు కాగితాలకే పరిమితం కావడం, ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ కార్పొరేట్ శక్తులకు పరోక్షంగా కొమ్ముకాయడం అత్యంత విచారకరం ఈ కార్పొరేట్ మాయాజాలం నేడు పట్టణాల నుండి చాపకింద నీరులా పల్లెలకు విస్తరించింది. తమ పిల్లలు గొప్ప చదువులు చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశపడే గ్రామీణ పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల బలహీనతను ఈ సంస్థలు పెట్టుబడిగా మార్చుకుంటు న్నాయి. కాయకష్టం చేసే సామాన్యుడు సైతం లక్షల రూపాయలు ఫీజులు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ స్థాయిలోనే రెండు సంవత్సరాలకు గాను రెండు నుండి నాలుగు లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారంటే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ర్యాంకుల హోరులో సామాన్యుడి కన్నీటి జోరు ఎవరికీ వినిపించడం లేదు. అయితే, ఇంత భారీ మూల్యం చెల్లిస్తున్నా విద్యార్థులకు అందుతున్నది మాత్రం 'యాంత్రిక విద్యే'. తెల్లవారుజామున 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు విద్యార్థులను కేవలం మార్కుల యంత్రాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఇక్కడ శాస్త్రీయ విద్యా విధానానికి చోటు లేదు, కేవలం 'బట్టీ పద్ధతి'కే పెద్దపీట వేస్తున్న పరిస్థితి ఉంది. కనీస వసతులు లేని ఇరుకు గదులు, గాలి వెలుతురు చొరని భవనాలు, ఆటస్థలం లేని ప్రాంగణాలు నేడు విద్యా సంస్థల ముఖచిత్రంగా మారాయి. ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఎందరో విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును అర్ధాంతరంగా ముగించుకుంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులకే ప్రాధాన్యతనిస్తూ, సామాజిక శాస్త్రాలు (హెచ్‌ఈసీ, సీఈసీ)లను కనుమరుగు చేస్తున్న ఈ వ్యవస్థ, రేపటి సమాజానికి అవసరమైన బహుముఖ ప్రజ్ఞాశాలలను సమాధి చేస్తోంది.వ్యవస్థ మారాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి. ప్రతి పాఠశాల వసూలు చేసే ఫీజు వివరాలను పారదర్శకంగా బహిరంగ పరచాలి. నిబంధనలు అతిక్రమించే సంస్థల గుర్తింపును నిర్మొహ మాటంగా రద్దు చేయాలి. మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను పేదలకు ఉచితంగా అందించాలి. విద్యార్థిని ఒక యంత్రంగా కాకుండా, విలువలతో కూడిన మనిషిగా తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం, సమాజం కలిసి తీసుకోవాలి. అప్పుడే ఈ 'కార్పొరేట్ చెరసాల' నుండి చదువులమ్మకు విముక్తి లభిస్తుంది.

# అమ్మబోతే అడవి -కొనబోతే కొరివి



అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అని పాత కాలం సామెత. ప్రస్తుతం తెలంగా ణాలో రైతు పరిస్థితి అలానే ఉంది. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు గానీ, ఎరువులు గానీ, కొందామంటే దొరకని పరిస్థితి. ఒకవేళ విత్తనాలు దొరికినా, సరైనవైతే ఫరవాలేదు. నాణ్యతలేని విత్తనాలైతే, మొత్తం పెట్టుబడి పెట్టి, కాలం చివరికొచ్చాక దిక్కుతోచని పరిస్థితి. పంట పండదు. విత్తన కంపెనీలపైన చర్యలుండవు. నష్టపోయిన రైతులకు పరిహారం ఉండదు. ఒకే ప్రాంతం వారై ఉండి, అదీ పెద్ద సంఖ్యలో ఉండి, గట్టిగా పోరాడితే, అరకొరగా పరిహారం లభిస్తే లభించవచ్చు. లేకపోతే లేదు. ఎరువుల విషయమైతే మరింత దారుణం.ప్రభుత్వం ధరలను నియంత్రించే యూరియా, డిఎపిలు దొరకటం గగనతలం అవుతున్నది. ఒక్కో బస్తా కొనుగోలుకు రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కొత్త పద్ధతి యాప్‌లో నమోదు చేసుకోవాలని పెట్టారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు, సెల్ ఆపరేట్ చేయటం రాని రైతుల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. ఇక మిగిలిన ఎరువులైన అమోనియా, పొటాషియం, 28-28-0 మొ.గు వాటి ధరలు, రూ.వందల్లో నుండి వేలల్లోకి చేరుకొన్నాయి. న్యూట్రియన్స్ బేస్డ్ సబ్సిడీ స్కీంలో, కంపెనీలకు సబ్సిడీ ఇచ్చి, ధరలు మీ ఇష్టం అని వదిలివేసిన ఫలితం ఇది. ఈ పై వ్యవహారమంతా కేంద్ర ప్రభుత్వం నిర్వాకం వల్ల తలెత్తిన ఇబ్బంది. ఇది కాక ప్రకృతిపరమైన ఇబ్బందులు. అతివృష్టి, అనావృష్టి. నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిణామాలు కొన్ని జిల్లాల్లో జరుగుతున్నాయి. అలా ఎండిపోయిన పంటలను, రైతు తనచేత్తో తానే తగులబెట్టుకొనే విషమ పరిస్థితి కూడా ఏర్పడుతున్నది. గత ఖరీఫ్ సీజన్‌లో అనేక జిల్లాల్లో అధిక వర్షాల సమస్య వెంటాడింది. ఒకేసారి కుండపోతలాగా వచ్చాయి. దీనివల్ల వచ్చే వరదలతో చేతికొచ్చిన పంటలు చేలోనే పడిపోవటం, నీళ్లల్లో నాని మొక్క మొలవటం, పంట కుళ్లటం, వెరసి పంట పూర్తిగా దెబ్బతింది. ఈ పరిస్థితి తీవ్రమైనప్పుడు కేంద్రబృందాలు వచ్చాయి. రాష్ట్ర అధికార యంత్రాంగం జరిగిన నష్టాన్ని వివరించింది. ఇదంతా మీడియాలో ప్రముఖంగా వచ్చింది. ఆ బృందాలు పంట దెబ్బతిన్న రైతులకు సానుభూతి ప్రకటించాయి. జరిగిన నష్టం పట్ల విచారం వ్యక్తం చేశాయి. పూర్తి నష్టాన్ని గురించి కేంద్రానికి నివేదిస్తామని చెప్పి వెళ్లిపోయాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం వైపునుండి మంత్రుల పర్యటనలు జరిగాయి. పంట నష్టాలను పరిశీలించారు. అంతో ఇంతో పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఇదీ జరిగిన తంతు. ఆ తరువాత పరిహారం కోసం, కేంద్రమూ నిధులేమీ ఇవ్వలేదు. రాష్ట్రమూ ఇవ్వలేదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోనూ, శాసన సభ మొదటి సమావేశాల్లోనూ, పంటల బీమా అమలు చేస్తామన్నారు. తరువాత దాని గురించి పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజన ప్రయివేటు ఇన్సూరెన్సు కంపెనీలు వేలకోట్ల రూపాయలు పోగుచేసుకోవటానికి తప్ప, రైతులు పంట నష్టపోతే ఏ రాష్ట్రంలోని రైతులకూ ఉపయోగపడ్డ దాఖలాలు లేవు. తెలంగాణా పంటపై మరొక దాడి కోతులది. ఇది దాదాపు అన్ని జిల్లాల్లో ఉంది. అనేక గ్రామాలలో రైతులు, కోతుల బారినుండి పంటలను కాపాడుకోవటానికి, కుక్కలను-కొండముచ్చులను పెంచుకొంటున్నారు. ఉదయం 5గం.ల నుండి, సాయంత్రం 7గం.ల వరకు ఒక్క గంటకూడా విడువకుండా పొలంలోనే ఉండాల్సిన పరిస్థితి. ఏ కాస్త సమయం చిక్కినా పంట నాశనం చేస్తున్నాయి. ప్రభుత్వం ద్వారా ప్రతి జిల్లాలో స్టెరిలైజ్ (సంతాన నిరోధక) కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. ఆచరణలో అమలు శూన్యం. ఇంకా కొన్ని చోట్ల అడవి పందులు, నెమళ్లు, నక్కలు కూడా పంటలను పాడు చేస్తున్నాయి.

# గతి తప్పినభారత ఉత్పత్తి రంగం




గత మూడు దశాబ్దాలుగా భారత ఆర్థిక ప్రయాణం వేగవంతమైన వృద్ధి, గ్లోబల్ సమీకరణ, సాంకేతిక ప్రతిభతో ప్రశంసలు పొందుతోంది. మరోవైపు నిర్మాణా త్మక బలహీనత దాగి పరిశ్రమల క్షీణత అంతర్లీనంగా ఉంది, తయారీ రంగం నిరంతరంగా వెనుకబడటం. చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు పారిశ్రామిక శక్తులుగా ఎదిగినప్పుడు, భారత తయారీ రంగం స్తబ్దంగా ఉండటం దేశ వృద్ధి నమూనా స్థిరత్వం సమగ్రతపై తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తోంది. ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో భారత్, చైనా, దక్షిణ కొరియా దేశాలు సమాన ఆర్థిక స్థితిలో ప్రారంభమయ్యాయి. కానీ నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. చైనా, దక్షిణ కొరియాలలో తయారీ రంగం ఆర్థిక మార్పునకు పునాది అయింది. ఎగుమతులు, ఉపాధి, సాంకేతిక అభివృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచింది. భారతదేశంలో మాత్రం ఈ రంగం జీడీపీలో వాటా దశాబ్దాలుగా 1718 శాతం వద్దనే నిలిచిపోయి, ఇటీవలి కాలంలో సేవల రంగానికి కూడా స్థానం కోల్పోయింది. ఈ నిర్మాణ అసమతౌల్యం “ప్రీమేచ్యూర్ డీ ఇండస్ట్రియలైజేషన్” అనే పరిస్థితికి దారితీసింది. అంటే బలమైన పారిశ్రామిక పునాది లేకుండానే దేశం సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారడం. దీని ఫలితంగా తక్కువ ఉపాధి సృష్టి, ఆదాయ అసమానతల పెరుగుదల, బలహీన ఎగుమతి నిర్మాణం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. ఇటీవలి గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు 9శాతం కంటే ఎక్కువగా ఉన్న తయారీ వృద్ధి, 2026 మార్చి నాటికి నాలుగేళ్ల కనిష్టానికి పడిపోయింది. పరిశ్రమ ఉత్పత్తి అనేక నెలల్లో స్థిరంగా లేక తగ్గుతూ ఉండటం లోతైన సమస్యలను సూచిస్తోంది. ఉపాధి పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. 200405 నుండి 200910 మధ్యలో ఆర్గనైజ్డ్ తయారీ రంగంలో మూడు మిలియన్లకు పైగా ఉద్యోగాలు సృష్టించబడినప్పటికీ, అదే సమయంలో అన్‌ఆర్గనైజ్డ్ రంగంలో భారీగా ఉద్యోగాలు తగ్గాయి. మొత్తం తయారీ ఉద్యోగుల్లో 80శాతం మంది పనిచేసే ఈ అన్‌ఆర్గనైజ్డ్ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 19932005 మధ్య 12.6 మిలియన్ ఉద్యోగాలు పెరిగిన ఈ రంగంలో, 20042012 మధ్య కేవలం ఒక మిలియన్ మాత్రమే కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, లెదర్ వంటి శ్రామికాధారిత పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రూపాయి విలువ పెరగడం, ముడి పదార్థాల ధరల మార్పులు, ప్రపంచ ఆర్థిక సంక్షోభాల సమయంలో డిమాండ్ తగ్గడం ఇవన్నీ ఈ రంగాల వృద్ధిని అడ్డుకున్నాయి.

# రూ.50 వేల కోట్ల డీల్ వెనుక

న్యూఢిల్లీ :




అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో నాలుగు రోజుల భారత పర్యటన మంగళవారం ముగిసింది. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఐదు వందల బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువులను భారత్ కొనుగోలు చేస్తుందంటూ ఆయన ఆదివారం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ‘భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గార్, దౌత్యవేత్తలు చేసిన కృషికి ధన్యవాదాలు. వారి కృషి కారణంగానే ఇంధనం, సాంకేతికత, వ్యవసాయ రంగాలలో రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఐదు వందల బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువులను కొనుగోలు చేయడానికి భారత్ నిబద్ధత చూపింది’ అని ఆయన అందులో రాసుకొచ్చారు. సుప్రీం తీర్పుతో కూలిపోయిన వాణిజ్య ఒప్పందం పునాది. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటిపై ఫిబ్రవరి 6న సంయుక్త ప్రకటన వెలువడింది. అందులోనే ఐదు వందల బిలియన్ డాలర్ల అమెరికా వస్తువులను కొనుగోలు చేస్తానని భారత్ తెలిపింది. భారత ప్రభుత్వం కల్పించిన అనేక రాయితీలకు ప్రతిఫలంగా మన ఎగుమతులపై ప్రతీకార సుంకాన్ని పాతిక శాతం నుంచి పది శాతానికి తగ్గించేందుకు అమెరికా అంగీకరించింది. అయితే ఫిబ్రవరి 20న అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఈ ఒప్పందం పునాది కూలిపోయింది. వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు చెల్లవంటూ సుప్రీంకోర్టు ఆ రోజు తీర్పు చెప్పింది. ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే ట్రంప్ ప్రభుత్వం మరో ఆదేశాన్ని జారీ చేసింది. 1974 నాటి అమెరికా వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122 ప్రకారం వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి జరుగుతున్న దిగుమతులపై ఏకరీతిగా పది శాతం సుంకాన్ని విధిస్తున్నామని అందులో తెలిపింది. ఈ టారిఫ్ ఫిబ్రవరి 24 నుంచి అమలులోకి వచ్చింది. ఇది జూలై చివరి వారం వరకూ అమలులో ఉంటుంది. విదేశీ మారక ద్రవ్యంపై మరింత ఒత్తిడి తప్పదు బయటి నుంచి వస్తున్న ఒత్తిడులు,అలాగే రూపాయిపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా ఈ సమస్య మన దేశానికి చాలా సున్నితమైనదిగా మారింది. పెరుగుతున్న దిగుమతి వ్యయాలు, అధిక చమురు ధరలు, విదేశీ పెట్టుబడులు బయటికి పోవడం, నిరంతర చెల్లింపుల బ్యాలెన్స్ ఒత్తిడులు వంటి పరిణామాల కారణంగా గత 12 నెలల కాలంలో అమెరికా డాలరుతో పోలిస్తే మన రూపాయి తన విలువలో దాదాపు 12 శాతం కోల్పోయింది. ప్రతీకార సుంకాలను అమెరికా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసిన తర్వాత భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం యొక్క ఆర్థిక తర్కమే కనుమరుగైంది. కాబట్టి ఐదు వందల బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువుల కొనుగోలు ఒప్పందం అసంబద్ధం అవుతుంది. రుబియో చేసిన ట్వీట్‌పై భారత్ తన వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. మన విదేశీ మారక ద్రవ్య పరిస్థితి ఇప్పటికే ఒత్తిడిలో ఉంది. ఈ తరుణంలో అమెరికా వస్తువుల కొనుగోలు వ్యవహారం మన దేశం నుంచి డాలర్ల తరలింపును గణనీయంగా పెంచుతుంది. అమెరికా నుంచి ఇంధనం, రక్షణ పరికరాలు, విమానాలు, వ్యవసాయోత్పత్తులను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటే మన వాణిజ్య లోటు మరింతగా పెరిగి రూపాయిపై ఒత్తిడిని పెంచుతుంది. హేతుబద్ధత ఏది? అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నా, కుదుర్చుకోకపోయినా ప్రతి దేశం ఇప్పుడు సాధారణ సుంకానికి తోడు ఆ దేశ మార్కెట్‌లో ప్రవేశించడానికి అదనంగా పది శాతం టారిఫ్‌ను చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాకు భారీగా రాయితీలు ఇచ్చి టారిఫ్ ప్రయోజనాలు పొందుదామని అనుకున్న భారత్ వంటి దేశాలకు ఇది ఎదురు దెబ్బే. వ్యవసాయం, డిజిటల్ వాణిజ్యం, సేకరణపై పెద్ద ఎత్తున రాయితీలు ఇచ్చినా ఇవ్వకపోయినా భారత్‌కు అదే పది శాతం సుంకం విధానం వర్తిస్తే ఇక ఒప్పందం వెనుక ఉన్న వాణిజ్య హేతుబద్ధత ఎలా సమర్థనీయం అవుతుంది?. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం నుంచి ఈ ఏడాది మార్చి 15న మలేసియా వైదొలిగింది. అంతకుముందు మలేసియా నుంచి జరుగుతున్న దిగుమతులపై అమెరికా 19 శాతం టారిఫ్ విధించింది. ఏకరూప సుంకం అమలులోకి రావడంతో వాణిజ్య ఒప్పందం నుంచి మలేసియా తప్పుకుంది.

# సిద్ధూ ఔట్.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే అవకాశం



కర్ణాటకలో నాయకత్వ రగడ నాటకీయ మలుపు తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేయనున్నారు. బుధవారం బెంగళూరులో ఆయన విలేకరుల సమావేశంలో తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభ ద్వారా ఢిల్లీకి మకాం మార్చాలని సిద్ధరామయ్యను కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించినట్లు తెలుస్తున్నది. పదవి నుంచి వైదొలగాలని కోరిన కాంగ్రెస్ హైకమాండ్! రాజ్యసభ సీటు.. కొడుక్కు డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం? న్యూఢిల్లీ, మే 26 : కర్ణాటకలో నాయకత్వ రగడ నాటకీయ మలుపు తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేయనున్నారు. బుధవారం బెంగళూరులో ఆయన విలేకరుల సమావేశంలో తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభ ద్వారా ఢిల్లీకి మకాం మార్చాలని సిద్ధరామయ్యను కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించినట్లు తెలుస్తున్నది. జాతీయ స్థాయిలో ఆయనకు మరింత పెద్ద పాత్ర ఇస్తామని హామీ ఇచ్చింది. భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో మార్పులు తీసుకురావడం, పార్టీని, ప్రభుత్వాన్ని పునర్వ్యవస్థీకరించడం వంటి చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్లు కాంగ్రెస్ అధిష్ఠానం ముఖ్యమంత్రికి తెలియచేసినట్లు తెలిసింది. అధికార బదిలీ సున్నితంగా, గౌరవప్రదంగా జరుగాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనపై సంపూర్ణంగా ఆలోచించడానికి పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రికి సమయం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో నాయకత్వ మార్పు కోరుకుంటున్నట్లు పార్టీ నాయకత్వం నుండి స్పష్టమైన సంకేతం వెలువడినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర పగ్గాలు చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చాలా కాలంగా తెరవెనుక వేచి చూస్తున్నారు. ఢిల్లీలో మంగళవారం ఆరుగంటలకు పైగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం కర్ణాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బహిరంగంగా తోసిపుచ్చిన కొద్దిసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతేగాకుండా నేటి చర్చలు రాజ్యసభ, శాసనమండలి ఎన్నికలకు మాత్రమే పరిమితమయ్యాయని కూడా వారు స్పష్టం చేశారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, రాజ్యసభ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి ఢిల్లీలో పెద్ద సంస్థాగత లేదా పరిపాలనా పాత్రను చేపట్టవచ్చని కాంగ్రెస్ నాయకత్వం సిద్ధరామయ్యకు తెలియచేసింది. మిగతా అన్ని విషయాలు, అన్ని సమస్యలు చూసుకుంటాం అని కూడా అధిష్ఠానం ఆయనకు హామీ ఇచ్చిందని కూడా వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌చార్జ్ రణదీప్ సుర్జేవాలా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాయకత్వ మార్పు అనివార్యమని పార్టీ వర్గాలు చెబుతుండగా కాంగ్రెస్ అధికారికంగా సిద్ధరామయ్య మార్పుపై ఎటువంటి చర్చ జరగలేదని ప్రకటించడం గమనార్హం. దాదాపు ఆరు గంటలకు పైగా జరిగిన చర్చల అనంతరం కేసీ వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ తమ చర్చలు రాజ్యసభ, కర్ణాటక శాసన మండలి ఎన్నికలకు మాత్రమే పరిమితమైనట్లు స్పష్టం చేశారు. నేటి చర్చలు కేవలం రాజ్యసభ ఎన్నికలు, ఎంఎల్‌సీ ఎన్నికల చుట్టూ మాత్రమే జరిగాయి. మీరు ఊహించినది నిజంకాదు అని వేణుగోపాల్ చెప్పారు. లేదా నాయకత్వ మార్పు డిమాండ్లపై తరచుగా వార్తలు వస్తున్నాయి. డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఆయన మద్దతుదారులైన పార్టీ ఎమ్మెల్యేలు కోరుతున్నారు. అయితే, తాజా సమాచారం ప్రకారం ఎట్టకేలకు ముఖ్యమంత్రి పదవి నుంచి సిద్ధరామయ్యను తప్పించడానికి రంగం సిద్ధమైంది. కాగా బీహార్ తరహా వ్యూహాన్ని కర్ణాటకలో కూడా అమలు చేసే అవకాశం కనపడుతున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపడం, ఆయన కుమారుడు యతీంద్రకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం వంటి ప్రతిపాదనలను కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నది. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే కొన్ని వారాల క్రితం బీహార్‌లో ఏం జరిగిందో అటువంటి పరిస్థితే ఇక్కడా ఏర్పడవచ్చు. బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నితీశ్ కుమార్‌కు ఇటీవల రాజ్యసభలో స్థానం కల్పించిన బీజేపీ ఆయన స్థానంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమ్రాట్ చౌధురిని ముఖ్యమంత్రిగా నియమించింది. నితీశ్ కుమారుడు నిషాంత్ కుమార్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com